
# Telugu Jyothi

# తెలుగు జ్యోతి

A Literary Magazine from
The Telugu Fine Arts Society

తెలుగు కళా సమితి వారి
సారస్వత పత్రిక

http://www.tfas.net http://www.TeluguJyothi.com July – August 2012

# DENTISTRY FOR THE ENTIRE FAMILY

Member of ADA, NJDA & AEGD

## DENTAL ILLUMINATIONS

### Madhavi V. Kadiyala DDS & Associates

### General and Cosmetic Dentistry

- Digital Radiography X-Ray with Less Radiation
- Oral Hygiene, Sealants. Fluoride
- Bonding, Porcelain Veneers & Lumineers
- Teeth Whitening
- Periodontal Treatment
- One Visit Root Canals
- Metal Filling Replaced with White Restorations
- Surgical & Non Surgical Extractions
- Porcelain Crowns, Bridges & Complete Dentures

**Walk-ins & New Patients Welcome Most Insurance Plans Accepted**

**Please Call For Appointments at Two Convenient Locations**

660 Princeton Meadows
Shopping Center, **609-275-9688**
Plainsboro Road
**Plainsboro, NJ 08536**

Hopewell Crossing
800 K Denow Road **609-303-0571**
(Next to Stop & Shop)
**Pennington, NJ 08534**

# PLAINSBORO PRINCETON MEDICAL ASSOC.

**Dr. Aruna Chakrala, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

**Dr. Sureka Reddy, MD**
BOARD CERTIFIED FAMILY MEDICINE

**Dr. Sangeeta Buddala, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

**Dr. Pramila Veera Swamy, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

***OPEN 7 DAYS A WEEK!***

Blood Draws • 2D Echo Cardiograms • EKG • All Immunization Including Travel Vaccines • Minor Skin Procedures Including Wart Removals, ***LASER SERVICES,*** Dietician, Diabetic Management, Joint Injections, Pap Smears

666 Plainsboro Road, Suite 1020 • Plainsboro, NJ 08536

***CALL TODAY 609-799-5000***

**OFFICE HOURS: MON-FRI 8AM-8PM, SAT & SUN 8AM-2PM**
**LANGUAGES: ENGLISH, TELUGU, HINDI, MARATHI, SPANISH**
**AGE GROUPS : 8 YEARS & ABOVE**

# తెలుగు కళా సమితి

**The Telugu Fine Arts Society, Inc**
(A tax exempt and not for profit corporation)

54 Erie Ave, Rockaway, NJ 07866

# తెలుగు జ్యోతి

సంపుటి: 29 సంచిక: 4

జులై – ఆగస్టు 2012



**Board of Trustees**
**April 2012 – March 2014**

**President**
***Manju Bhargava***
54 Erie Ave
Rockaway, NJ 07866
(973) 983-0596
president@tfas.net

**Vice-President**
***N. Manohar Rao***
5804 Schindler Dr. South
Monmouth Jct. NJ 08852
(732) 208-4389
vicepresident@tfas.net

**Secretary**
***Srinivasarao Gandi***
208 Margaret Ct.
South Plainfield, NJ 07080
(732) 221-8017
secretary@tfas.net

**Treasurer**
***Suresh Makam***
13 Alexis Lane
Edison, NJ 08820
(732) 494-1370
treasurer@tfas.net

**Annual Events**
***Bindu Madiraju***
(732) 609-1836
events@tfas.net

**Youth Services**
***Kanaka Tatikola***
(908) 720-5050
youth@tfas.net

**Membership Services**
***Vasant Naidu Tanna***
(732) 319-8155
membership@tfas.net

**IT Services**
***Satya Nemana***
(732) 762-7104
info@tfas.net

**Community Affairs**
***Ramesh Chandra***
(732) 900-2109
community@tfas.net

**Advisors**
***Dr. Murty P. Bhavaraju***
***Mr. Damodar Gedala***
***Dr. Suneetha Kanumuri***

**Founder Editor:**
**Late Kidambi Raghunath**



**Editor: Murty P. Bhavaraju**, Phone (908) 252-9434

Mail articles to: 231 Marcia Way, Bridgewater, NJ 08807 or murty.bhavaraju@gmail.com
**Associate Editors: Anantha Sudhaker Uppala; Diwakar Peri** - Production Support; **Radha Kasinadhuni** - Essays & Community News; **Syamaladevi Dasika** - Stories; **Dr. Vaidehi Sasidhar** – Poems.
**Kanaka Tatikola** and **Manohar Rao** representing TFAS Board of Trustees.


## మామాట

జూలై, ఆగస్టు మాసాలు తెలుగు భాషకి, సంస్కృతికి చీకటి దినాలుగా భావింపవచ్చు. కూచిపూడి నాట్య రీతుల్ని, పల్లె దాటించి ఖండాంతర ఖ్యాతి తెచ్చిన అపర భరత ముని, భారత భూషణుడు శ్రీ వెంపటి చినసత్యం గారు, తెలుగు భాషకి, భాషాశాస్త్రాని కి ఏంతో సేవ చేసిన డా. భద్రిరాజు కృష్ణమూర్తి గారు స్వర్గస్తులవడం తెలుగు వారికి తీరని నష్టం. వారి ఆత్మలకు శాంతి కలగాలని తెలుగు జ్యోతి కోరుకుంటోంది. ఈ మద్యన వయస్సులో పెద్దవారికి రుజా ప్రకోపంగా వచ్చే పార్కిన్సన్ వ్యాధి గురించి వింటున్నాం. ఈవ్యాధి వచ్చిన వాళ్ళు తమకు సంబంధించిన విషయాలన్నీ మర్చిపోతారు . ఈ వ్యాధిగ్రస్థులు దారితప్పితే ఏం జరుగుతుందో నాటకీయంగా చెప్పిన కథ ముకుంద రామారావు గారి - "నా ఇల్లెక్కడ." ఇదే ఏ న్యూయర్క్ లోనో, లాస్ ఏంజల్స్ లోనో జరిగితే ఏమవుతుందని ఆలోచిస్తే మనకి వళ్ళు గరిపోడుస్తుంది . ఇండియాలాంటి ఉష్ణ ప్రదేశాల్లో ఉన్నిస్వెటర్ వేసుకోవాలని ప్రయత్నిస్తే మనం పడే పాట్లు ఎల్లావుంటాయ చింతపల్లి గిరిజా శంకర్ గారి "స్వెట్టర్" కథలో చదవచ్చు. అల్లాగే ఊబకాయం, కొలెస్టరాల్, షుగర్, బీపీ అనుకుంటూ , జిహ్వ చాపల్యాన్ని జయించలేని వారికి చురక , దశిక శ్యామల దేవి గారి "హెల్తీ ఫుడ్డు" స్కెచ్. మార్పు ప్రకృతి సహజం. దైహికంగానే కాదు, మానసికంగా, సమాజ పరంగా వ్యక్తిలో వచ్చే మార్పుల్ని గురించిన చర్చ డా. గవరసాన సత్యనారాయణ గారి "మార్పు కావాలా " లో చదవండి. ప్రాపంచిక విషయాల్ని తన చిన్న బుర్రతో అర్ధంచేసుకోవాలని తాపత్రయపడే నాలుగేళ్ల సమీక్ కథే కొమరవోలు సరోజ గారి - "అంతా అయోమయం ". ఇంకా వేమూరి వారి కలం

## విషయసూచిక


| | |
|---|---|
| మామాట | 3 |
| From TFAS – President Manju Bhargava | 5 |
| TFAS News | 6 |
| సర్జరీ– సానుభూతి భారతి భావరాజు | 8 |
| మెరపులు - వేమూరి వేంకట రామనాధం | 9 |
| నా ఇల్లెక్కడ? - ముకుంద రామారావు | 14 |
| స్వెట్టర్ - చింతపల్లి గిరిజా శంకర్ | 20 |
| అన్వేషణ - నిషిగంధ | 21 |
| అభినవ పోతన వరదాచార్యులు -తుమ్మూరి రామమోహనరావు | 22 |
| హెల్తీ ఫుడ్డు - శ్యామలాదేవి దశిక | 25 |
| మార్పు కావాలా? - డా. గవరసాన సత్యనారాయణ | 27 |
| అంతా అయోమయం - కొమరవోలు సరోజ | 30 |
| రీ యూనియన్ - డా.వైదేహిశశిధర్ | 32 |
| ప్రవాసాంధ్ర స్త్రీలసాహిత్యము- స్త్రీల రచనలు - శ్యామల కల్లూరి | 5 |


**Cover: కీ.శే. పద్మ భూషణ్ శ్రీ వెంపటి చిన సత్యం**

మెరపులు ", వైదేహి శశిధర్, నిషిగంధ గార్ల కవితలూ మొదలన వాటి తో ఈనెల తెలుగు జ్యోతి వెలుగులూరుతోంది. మీరు చదివి మీ తోటివారితో చదివిస్తారు కదూ. చదవడమే కాదు మీ అభిప్రా యాల్ని , వీలయితే మీ సొంత రచనల్ని మాకు పంపండి. గత కొన్ని సంవత్సరాలుగా తెలుగు జ్యోతి ని పుస్తక రూపంలో నే కాకుండా పీ.డి.ఎఫ్ . రూపంలో తెలుగు కళా సమితి వారి వెబ్ సైటు లో వుంచడం జరుగుతోంది. ఆ పీ.డి.ఎఫ్ . పత్రికలు ఎల్లా వున్నాయి, వచ్చేరోజుల్లో తెలుగు జ్యోతి ని పూర్తిగా వెబ్ పత్రికగా మారిస్తే ఎలా వుంటుందన్న ఆలోచన గురించి, దానిపై మీ అభిప్రాయాల్ని, సలహాల్ని మాకు పంపించండి. పంపిస్తారు కదూ ...

భవదీయుడు .... దివాకర్ పేరి.


The articles published and the views expressed are those of the authors and not necessarily reflect the



Stephen R. Shapiro, MD



Lawrence S. Kluger, MD



Jeffrey S. Unger, MD



Surya P. Irakam MD
FACP, FACG



Robert S. Wiesen, MD

# Gastromed Healthcare, P.A.

Excellence in Gastroenterology

## PREVENTION & TREATMENT OF DIGESTIVE DISEASES:

- Abdominal Pain Evaluation
- Acid Reflux & Ulcer Treatment
- Liver Disease Treatment & Evaluating
- Colon Cancer Screening
- Gastrointestinal Bleeding Management
- Hemorrhoid & Fissure Treatment
- Irritable Bowel Syndrome
- Ulcerative Colitis & Crohn's Disease
- Gallstones & Gall Bladder Disease
- Pancreatic Diseases

**www.gastromedhealthcare.com**

**Gastromed@aol.com**

286 East Main Street, Somerville, NJ
**(908) 231-1999**

515 Church Street, Bound Brook, NJ
**(732) 356-0420**

203 Towne Center Dr., Hillsborough, NJ
**(908) 359-1639**

1140 Stelton Rd., Suite 101, Piscataway, NJ
**(732) 339-8810**



తెలుగు కళా సమితి సభ్యులకు మరియు శ్రేయోభిలాషులకు నా నమః సుమాంజలులు.

I am saddened to start my second President's note with a very heavy heart. On July 29, 2012, the classical dance world, and especially Kuchipudi world suffered an irrecoverable loss. The one and only Kuchipudi Legend Guru Padma Bhushan Dr. Vempati Chinna Satyam passed away in Chennai. Dr. Vempati Chinna Satyam strove to popularize the Kuchipudi dance form across the world. He was very special for TFAS; he was the recipient of Rajalakshmi Award in 1982. May his soul rest in peace!

Another tragic incident engulfed our community on Tuesday July 10, 2012. A massive Fire accident at Woodbridge village apartment complex in Avenel displaced many of our Indian community members. The fire spread through 2 buildings, 36 & 37, which had 52 units. We have set up a relief fund on our website to collect donations to help the needy families. We are in the process of setting up disbursement to the families directly. We were able to raise $ 1,710 from TFAS members. This amount will be donated the form $50.00 Wal-Mart gift cards to the victim families. I thank all our members and supporters for overwhelming response to help us with this cause.

On different note, we thank you for helping us conduct our first program very successfully. As part of the TFAS ideals to promote our culture amongst our youth, in cooperation with GHHF, we conducted a summer musical workshop by Sri.Ramachary Garu, Singer, Music Director & Founder of Little Musicians Academy.

This camp was followed by an exclusive music concert by Sri. Ramachary Garu on Sunday, July 8, 2012. The camp attendees along with Ramachary Garu gave a scintillating concert to captive audience, for 3 hours. Sri Ramachary Garu imparts music to orphans free of cost through his academy in a rented building. TFAS with help of our supporters was able to raise $2,150 for LMA building fund.

I thank all of you for coming out in full support to celebrate our summer picnic on Aug 5, 2012 at Johnson Park, Piscataway, NJ. The attendance of over 500 people broke all previous records. The weather was perfect. Many NJ families enjoyed the games, the raffles, the food and the camaraderie. We are starting preparation for our next event, Deepavali Samabaralu and the annual cultural competitions. Please check our web www.tfas.net for more details.

Before I bid adieu, I would like to thank all the volunteers, and supporters for all their unconditional help that they are rendering to our team. Without your support, we will not be able to accomplish the goals that we have set up for next two years.

Sincerely,
Manju Bhargava
TFAS President

---

## TFAS ANNUAL FAMILY PICNIC 2012
**Sunday August 5, 2012 @ Johnson Park, Piscataway, NJ**

TFAS celebrated summer picnic on Aug 5, 2012 at Johnson Park, Piscataway, NJ. President Manju Bhargava and the entire EC team conducted this event very successfully. The attendance of over 500 people broke all previous records. The weather was perfect. Many NJ families enjoyed the games, the raffles, the food, and the camaraderie.

Johnson Park was a perfect spot with an easy access, a gazebo and several trees, which provided ample shade to all. The admission was free for all. Vice President Manohar Rao and Community Chair Ramesh Chandra were there with their support for all the activities adding lot of fun and frolic. Registration was very well managed by our treasurer Suresh Makam. Our membership Chair Vasant Naidu was instrumental in arranging the Park Rangers prior to the event leading to numerous tasks including the food pick up with aid of volunteers. We thank Laxmanji Potharaju and Kala Bharati for providing us with a terrific sound system which kept the crowd very engaged. Our Annual Events chair Bindu Madiraju conducted numerous games like the Musical Chairs game for men, women and children, Tug-of-War and running race with help of our previous EC members. We thank them for their help. Delicious food including Chat, bean salad vegetable fried rice, yogurt rice, grilled corn and veggie burgers, and fruits, snacks and desserts prepared by various local area restaurants and volunteers were served. This was well managed by our youth chair Kanaka Tatikola. TFAS thanks I spice, Desi Chef, Dakshin, Cakewalk, Raj Vilas and Coriander, the Indian Resturants and volunteers for providing the food. Secretary Srinivas Gandhi and Membership chair Vasant Naidu with the help of numerous volunteers managed setting up and serving of food very efficiently. The prize winners for various games, gifts baskets and the grand raffle of IPAD were announced. We also thank Damu Gedala for his donation.

The Secretary gave the vote of thanks. The whole day was filled with fun and frolic and the atmosphere was very cordial and it felt like one big family.

---

## SRI RAMACHARI MUSIC CONCERT

\- **Srini Gandi**

New TFAS trustees started their term and conducted their first successful event for Musician and Teacher Sri Ramachary garu on 8th July, 2012 at Bridgewater Temple Community Center in NJ. Around 400 people attended the musical concert.

The evening started off with a prayer song followed by melodious movie songs and some Janapada geethams

by Sri Ramachary garu. NJ based students, who were trained by Sri Ramachary garu in his two week workshop, were given opportunity to sing songs on the same stage. Audience thoroughly enjoyed the songs sung by Sri Ramachary garu and the students. For the "edlu vaaye…Godlu vaaye …"Janapadam song, audience danced and had lot of fun!

After the performance, TFAS felicitated Sri Ramachari garu. TFAS President Manju Bhargava, distinguished TFAS advisors and well-wishers honored Ramachary garu with Shawl and a Bouquet. A special *Sanmana Patram,* prepared by Anantha Sudhaker was presented to him. Mr. Ram Kolluri conducted a brief Q&A session with Sri Ramachary garu and gave the audience an insight into Ramachary garu's early life especially his birth place, his social service involving free music training to poor students, his journey in musical profession and passion. Later, Sri Ramachary garu presented his cause and requested audience to donate money for Little Musicians Academy building in Hyderabad. TFAS was able to raise $2,150 towards LMA cause and appreciated the members and the audience for their generous donations to the LMA building fund.

Free Pizzas and drinks were provided by TFAS during the concert. Many volunteers have helped TFAS executive committee with several tasks including venue decoration, sound system, registration, food and donation collections, etc. Entire TFAS EC team, Manohar Rao, Srini Gandi, Suresh Makam, Kanaka Tatikola, Bindu Madiraju, Ramesh Chandra, Satya Nemana and Vasant Tanna along with President Manju Bhargava appreciated all volunteers and participants.

Our special thanks to Girija Kolluri for taking care of the children on stage, Mani Akella for providing excellent sound system, and many other volunteers who helped cleanup at the end of the program.

At the end TFAS Secretary, Srini Gandi concluded the program with special thanks to all members and Ramachary garu for allowing TFAS to conduct such beautiful musical programs!



**TFAS TRIBUTE TO KUCHIPUDI LEGEND GURU PADMA BHUSHAN DR. VEMPATI CHINNA SATYAM**



1929-2012

Kuchipudi exponent Vempati Chinna Satyam garu, who played a crucial role in taking the art form from a tiny village in Andhra Pradesh to the international stage, passed away at his Greenways Road residence here on Sunday. He was 83. Chinna Satyam garu strove for popularizing the unique dance form across the world. He started the Kuchipudi Art Academy at Madras in 1963. The Academy has to its credit more than 180 solo items and 15 dance dramas composed and choreographed by Chinna Satyam garu. Sri Vempati garu was very special for TFAS, and he was the recipient of Rajalakshmi Award in 1982. He was honored with a Doctorate degree by Andhra University. He was also awarded the Padma Bhushan by the Government of India. Actively engaged in production and choreography until a few years ago, Vempati Chinna Satyam garu was diagnosed with pneumonia in February this year. Though he recovered, he developed other medical complications leading to multiple organ failure recently. On July 29, 2012, the classical dance world, and especially Kuchipudi world has suffered an irrecoverable loss. TFAS conveys deepest condolences to Vempati family and Kuchipudi Community.

| TFAS 2012 Picnic | | | | | |
|---|---|---|---|---|---|
| | | | Expenses: | CK# | |
| Donations: | Check # | Amount | Middlexes County Parks | 2068 | 400 |
| Damu | | $116.00 | Raffle Winner (I-pad) | | 400 |
| Kanaka & Manju | | 250 | Gifts for Winners | | 125 |
| Total Raffle tickets | | 1,410.00 | Paras Int'l (Chapthis) | 2075 | 120 |
| | | | Burgers and Generator | | 160 |
| Total Donations | | $1,776.00 | Dakshin | 2076 | 160 |
| | | | Supplies | | 290 |
| **Net Receipts from event** | | **$121.00** | Total Expenses | | $1,655.00 |

| | TFAS Fire Victims Relief Fund | |
|---|---|---|
| | NAME | Amount |
| 1 | Sudhaker Rayapudi | $1,000.00 |
| 2 | Kanaka Tatikola and Manju Bhargava | $250.00 |
| 3 | Ravinder Peddi | $100.00 |
| 4 | Pratap Balusu | $100.00 |
| 5 | Chandra Sekhar Veera | $100.00 |
| 6 | Balarama Peddireddy | $100.00 |
| 7 | Jagan Kemburu | $20.00 |
| 8 | Ananda K. Aravapalli | $20.00 |
| 9 | Padma Kanamariapudi | $20.00 |
| | Total Donations | $1,710.00 |

TFAS will be donating $50.00 Wal-mart cards to the victim families.

# ANAND & RAO TEAM

**Ready to serve your real estate needs !!!**

## Middlesex, Mercer, Somerset, Burlington, Monmouth & Ocean Counties

***NEW CONSTRUCTION!! SINGLE FAMILY HOMES FROM MID 300'S!!***

***ALSO 55+ NEW TOWN HOMES FROM HIGH 200'S***

**Selling:** Call us for free market analysis of your home and our listing incentive!!! Take advantage of the spring home selling market and We'll get your Home **SOLD!!!** ***FOR TOP DOLLAR $***

**Buying:** We will do everything in our power to find you your dream home. If you want to sell your existing home and buy another home, we will guide you all the way. **We are Top Rental Agents as well.**

Govind Anand
**Nacharaju "Rao"**
**Sales Associates**
**ERA Properties Unlimited**
301 North Harrison Street, Suite 31
Princeton, NJ 08540
Tel # 609-921-2200 (Off)
609-915-9441 (Direct George)
govindanand@hotmail.com
732-208-4389 (Direct Rao)
raobombay@gmail.com



*Don't Delay Call Govind or Rao Today*

*" Our goal is to establish life long relationship with clients and their families"*

**EXPERIENCE, KNOWLEDGE & RESULTS OF 30 YEARS**
100'S OF HOMES LISTED AND SOLD IN MIDDLESEX, MERCER, SOMERSET, MONMOUTH, OCEAN & BURLINGTON COUNTIES

# సర్జరీ, సానుభూతి

భావరాజు భారతి

ఈమధ్య, అంటే కొన్నివారాల క్రితం నాకు సర్జరీ జరగడం, మూడో రోజుకల్లా, హాస్పిటల్ నుంచి ఇంటికి తిరిగిరావడం జరిగాయి. సర్జన్ నేర్పరితనం, భగవంతుడి కృప, బంధుమిత్రుల శుభాకాంక్షలతో సర్జరీ బాగా జరిగి, నేను బాగా కోలుకుం టున్నాననడంలో ఎంతో సంతోషంగా వున్నది. మావారూ, ఇద్దరమ్మాయిలు, అల్లుళ్ళు, మనుమల సహాయమే కాకుండా, దగ్గరున్న బంధువులు, స్నేహితులు అందరు వారు చెయ్యగల సహాయం చెయ్యడం వల్లనే ఇంత బాగానూ, ఇంత త్వరలోనూ నా ఆరోగ్యం బాగావుతున్నదనడంలో సందేహం లేదు.

హాస్పిటల్లో సర్జరీ జరిగిన మర్నాడు నేను మందుల మత్తులో వుండగా నర్సనుకుంటాను "ఇంటికెళ్ళాక నీకెవరయి నా దగ్గరుండి సహాయం చేసేవారున్నారా?" అన్నట్టు, నేను జాలిగా బుర్ర తిప్పి మావారి వైపు చూసినట్టు గుర్తు. ఇంటికి రాగానే అన్నిసదుపాయాలు చేసి మావారు ఎన్నో జాగ్రత్తలు తీసుకొన్నారు. మంచినీళ్ళు, టివి రిమోట్, టెలిఫోన్, సెల్ ఫోన్, చదవడానికి నాకిష్టమైన బాపు-రమణగారి పుస్తకాలు (బుడుగు, కోతికొమ్మచ్చి మూడు రచనలు) వగైరాలతో బాటు, ఒక "గంట" కుడా నాకందే దూరంలో పెట్టారు. గంట వాడకుండానే గడిచిపోయాయి రోజులు. అడుగడుగునా నాగురించి ఫోనులో ఎవరో ఒకరితో సర్జరీ గురించి, నా బాధ, రికవరీ గురించి మావారు చెప్పడం వినిపిస్తూనే వుండేది.

నాకొచ్చిన సానుభూతి, సహాయం - వంటకాలు తెచ్చినవారు, ఫోన్లు చేసినవారు, ఇంటికొచ్చి పలకరించి నవారయితే, మావారి మీద బంధుమిత్రులు మరింత సానుభూ తి, జాలి చూపడంతో నాకు వింతగాను, ఆశ్చర్యంగానూ అనిపిం చింది. ఇలా అంటున్నానంటే నాకు కొంచెం అనుమానం (అబ్బే! అసూయనుకుంటన్నారేమో) రాకపోలేదు. నన్ను అడుగడుగునా, ప్రతి నిమిషం హాస్పటల్ నుంచి ఇంటికొచ్చిన కొత్తల్లో మావారూ కనిపెట్టుకునే వున్నారనడంలో అతిశయోక్తి ఏమాత్రం లేదు. నాకోసం వచ్చిన పూల గుచ్చాల్ని నీళ్ళలో పెట్టడం, పళ్ళు సర్దడం, "గెట్ వెల్ కార్డ్స్" పేర్చడం వంటి చాలా పనులు మావారూ చేస్తుంటే నాకు కొంత ఆశ్చర్యమేసినా, మావారి నేర్పరితనంతో నాగురించి ఎంతో శ్రద్ధ చూపిస్తున్నందుకు కొంత గర్వంగా అనిపించింది. అన్నం రైస్ కుక్కర్ లో వండడం, పాలు కాచి, పెరుగు చెయ్యడం లో మగజాతికే పేరు తెచ్చారు మావారు.

కాని నాకర్థం కానిదేమంటే, అందరు తెచ్చిన వంటకాలు, రేఫ్రిజిరెటర్ లో నించి తీసి వేడిపెట్టి ఇచ్చినందుకే మావారికింత పొగడ్తలు వస్తుంటే, మరి ఇన్నేళ్ళుగా, బజారుకెళ్ళి వస్తువులు కొని, వంటలు చేసి, గిన్నెలు కడిగి, వంటగది శుభ్రంగా సర్దుతు న్న నాకిన్ని పొగడ్తలు రావెందుకా అన్నఅనుమానం మాత్రం రాకపోలేదు. ఇంతకీ, అసలు విషయం మావారికి పొగడ్తల నందిచేవారు నాతోటి ఆడవారే!

నా సర్జరీ అయిన కొన్నిరోజుల తరువాత నన్ను చూసినవారంతా, "భారతి ఇంత పెద్ద సర్జరీ జరిగి ఒక నెలన్నా తిరగకుండానే ఇంత బాగున్నారు అంటే, మూర్తిగారు చాలా జాగర్త తీసుకుంటున్నారన్నమాట" అని అనడంతో, మావారు మరింత మురిసిపోయారు ఘనవిజయంతో. పైగా, ముసిముసి నవ్వుతో వచ్చినవారందరితో, మేడ పైనున్న నాకు సమయానికి మందులతోబాటు బ్రేక్ఫాస్ట్, లంచ్, డిన్నర్, కాఫీ, చిరుతిళ్ళు, పళ్ళు వగైరా సమయానుకూలంగా అందించడానికి రోజుకో ఇరవై మాట్లన్నా మెట్లు ఎక్కిదిగడంతో 4 వారాలలో 6 పౌన్ల బరువు తగ్గినట్లు గొప్పగా చెప్పుకోవడం చాలమాట్లు విన్నాను.

మాపెద్దమ్మాయి ఇదే ఊర్లో ఉండండంతో, నాకు సేవచేస్తూ, నా సలహాలతోనూ ఖబుర్లతోనూ మాఇంట్లోనే వంట చేయడం, ఫ్రిజ్ లో వంటకాలు పేర్చడంతో, నా నొప్పెలావున్నా నాకు, మా అమ్మాయికి ప్రత్యేకమయిన "బాన్డింగ్" తో మరొక అనుభూతి. మనుమలు నాచుట్టూ కూర్చుని అమ్మమ్మా, "నీకు మందు కావాలా? నీకేమయినా తినడానికి కావాలా? నీకు పుస్తకం

(తరువాయి 12 పేజీలో )

# మెఱపులు: సనాతనాయనమః

- వేమూరి వేంకటరామనాధం

ఇంతకుముందు, అప్పుడప్పుడు, భగవంతుని ప్రార్థించటం లో మనం ఉపయోగించే పదాలను గుఱించిన వ్యాఖ్య కొంతగా చేశానని పాఠకమహాశయులకు గుర్తు ఉండవచ్చును. ఈ వ్యాసంలో అలాగే మరొక పదం గురించి సూక్ష్మంగా వ్రాస్తాను. నేను ప్రతినెల జరిపే సత్యనారాయణవ్రత కార్యక్రమంలో భగవంతుని గూర్చిన సహస్రనామాలలో ఇదొకటి, ఈవ్యాసరచనను ప్రేరేపించింది: "సనాతనాయనమః"

ఈ నామం గురించి నాలుగు మాటలు వ్రాసేముందు, శబ్ద రత్నాకరములో దానికి సూచింపబడిన అర్ధాలు తేలుదొల్తాగా తెలియపరుస్తాను. "సనాతనుడు" అన్న పదానికి అర్ధం ఇలా ఉన్నది: "బ్రహ్మ, విష్ణువు, శివుడు, శాశ్వతుడు." ఈ అర్ధ సూచనలో ఇమిడియున్న ముఖ్యాంశాలు రెండు: త్రిమూర్తులు సనాతనులన్న దొకటి; సూచించ బడిన వ్యక్తి శాశ్వతత్వం గలవాడు అన్నది మఱొకటి.

అలా ముగ్గురు వేరువేరు వ్యక్తులు ఉన్నారో లేదో ఎవరికెరుక? కాని ఈ దివ్యపురుషులలోని ప్రధానాంశ మేమం టే, వారు సనాతనులే కాక, శాశ్వతత్వం గలవారు అని. ఇలా వివిధ స్వరూపాలలో భగవంతుడు ఉన్నాడని మనం తల వోసినా, లేకున్నా, భగవంతుడన్న శక్తి ఒకటి ఉన్నదని, అది సనాతన మయినదని మనం అంగీకరిస్తే చాలు ఈ వ్యాస సందర్భంలో. ఎవరు ఏపేరున ఏ రూపం ఆపాదించి ప్రార్ధన సలిపినా, అది మనకు మించిన భగవత్ –శక్తికి అని మనం గ్రహిస్తే, ఈ సంబోధన ఆశక్తికి అని మనం నిశ్చయించు కొనవచ్చును. ఈ శక్తియే మన సృష్టికి, రక్షణకు, అంతానికి సమానాంతరంగా ప్రజ్వలించే దివ్యతేజస్సు అని మనం ఊహించవచ్చును.

మానవుని జననం, రక్షణ మొదలైన సందర్భాలకు కారణభూతుడయిన దేవుడు –లేక శక్తి – మన అందరి కన్న ముందే ఉండియుండాలి గదా, ఎంతముందు అన్న ప్రశ్నకు సమాధానం ఇతమిత్థమని చెప్పలేము. పైగా, ఆశక్తి యొక్క సనాతనత్వం మానవుని ఉద్భవం కన్న ముందే అయియుండాలి, ఎందుకనగా అనేక జంతు శకుంతబాహుళ్యం, వృక్షసంపద – అంతేకాదు, ప్రాణం చలనం లేని పర్వత వైచిత్రాలు, అలలు ఎగిరే సాగర వైశాల్యం, ఇలాంటి సృష్టి వైవిధ్యానికి, వైచిత్ర్యాలకు ఒక కర్త ఉండి యుండాలి అని భావించే వ్యక్తులు, ఆ కర్తను దైవం అన్న అభిప్రాయంలో మిళితం చేసినప్పుడు, వారి ఆలోచనా పథంలో ఒక మౌలిక – అంశం దాగి యుంటుంది: ఇన్నింటికి కారణమైన శక్తి ఈ అన్నింటి కంటె- మానవుడొక్కని కంటె కాదు – సనాతనమైనదని. అలాంటి శక్తినే "సనాతనాయనమః" అన్న సంబోధనతో మనం ప్రార్థిస్తున్నాము.

ఇలాంటి వర్ణనయే మరొక బహుజన విదితమైన శబ్ద సంకలనంలో ఉంది – ఆదిమధ్యాంతరహితుడు అన్న అక్షర సంయోగంలో. ఆయనకు మొదలు లేదు, సరే తుది లేదు, మధ్య అన్న తలంపే అసమంజసం గదా. జీవకోటి మనోపథంలో తమకు మించిన దివ్యత ఏదో ఉన్నదన్న విశ్వాసం ధృఢంగా నాటుకొన్న నాడు, అది మనమెరిగినకాలము గురుతులో ఎంత పూర్వమైనదన్న ప్రశ్నను మనసులో ఉటుకనీయము. నా తలితండ్రులు భగవంతుడన్న భావాన్ని తమ మనస్సులలో స్థాపన చేసికొన్నట్లు నాకు తెలుసును; వారి తలితండ్రుల లాగే భగవంతుడన్న ఏదో విశిష్ట స్వరూపం – అంతకు మించి భావం - వారి మనస్సులలో నిల్పుకొన్నట్లునా కుటుంబ చరిత్రను జాగ్రత్తగా పరిశీలిస్తే నాకు గోచరమవుతుంది. వారి తలితండ్రులు – అంటే నా తాతల తరం, అలాగే వారి తలితండ్రులు- అంటే నా ముత్తాతల తరం, ఇలా అంతులేని వరుసగా నాపూర్వులందరు భగవంతుడన్న వెలుగు తమ మనోగగనంలో నిరంతరం కలిగి యేయున్నారన్న భావం మన మనస్సులలో నాటుకొని ఉంటుంది. (నాస్తికులను గురించి నేను చెప్పటం లేదు.) ఈ

విధంగా భగవంతుడన్న శక్తి మనమెరుగనంత అనాదిగానే జగతినంతా – కాదు, విశ్వపరివ్యాప్తంగా – చెలరేగియుందన్న భావం మనకు క్రమంగా అచర్చనీయాంశంగా, స్వయం విదితంగా తట్టుతుంది.

నిఘంటువులో ని "శాశ్వతుడు" అన్న అర్థం కూడ విశిష్ట మైన భావాన్ని రేకెత్త జేస్తుంది. అందులో అంతర్గతమైన భావం మనకు అతిసులభంగా గోచరమవుతుంది. ఆ స్వరూపానికి గాని, అదిగల శక్తికి గాని కాలపరిమితి యన్నది లేదు, అది అనంతమైనది. కాలం దొరలిపోతూ ఉంటుంది, యుగాలు మారుతూ ఉంటాయి; కాని అంతమన్న ప్రశ్న లేకుండా నిలిచి యుండే శక్తి యొకటి యుంది-అదే భగవంతుడు. ఆ శక్తిని వివిధ ప్రజావర్గాలు వివిధస్వరూపాలలో ఊహిస్తూ ఉంటారు, కొలుస్తూ ఉంటారు. ఏ వర్గం యొక్క ధ్యానకోణం ఎలా ప్రజ్వరిల్లుతుందో, ఆతీరున వారికీ భగవంతుని స్వరూపం గోచరమవుతుంది. అందులోని ప్రధాన –అంశం ఏమంటే, దాని శాశ్వతత్వం, సనాతనుడన్నపదంలో ఇమిడి యున్న యొక ప్రముఖభావం ఆ విగ్రహం యొక్క శాశ్వతత్వం. ఇక్కడ విగ్రహం అన్న పదం మనం దేవాలయాలలో చూసే బొమ్మకు కాదు, దానిలో అంతర్గతమై యున్న మానవేతరమై, కాలసంచలనంతో మారక విశ్వమంతా మన దృష్టికి అందేయుందనే రీతిగా వ్యాపించియున్న రూపరహితమైన దృశ్యానికి చెందుతుంది. పవిత్రమైన మనస్సుతో నిర్మలమైన దృష్టితో గమనించ గల్గు వారికి – అదృష్ట ముంటే – లభ్యమయ్యే భౌతిక దృశ్యాతీతమైన ఊహాసౌందర్యమది. అది శాశ్వతమైనది. "సనాతన" శబ్దంలో ఇమిడియున్న అగాధభావసాగరంలో ఇదొక తరంగం.

సనాతనత్వంలో ఇమిడియున్న మరొక భావతరంగం; ఆ పరిస్థితి గల భగవంతునికి తెలియని విషయాలుండవని. ఏల నంటే, మిగత సృష్టి సర్వస్వం కన్న తాను ముందుగా ఉన్నందున తనకు సర్వజ్ఞత్వం అన్న అనితరప్రజ్ఞ ఉంటుంది. ఎంత సనాతనుడు భగవంతుడు అన్న ప్రశ్నకు ఒకే సమాధానం "మిగత అన్నింటి కన్న సనాతనుడు", అని. ఈ కారణంగా నైనా సృష్టిలో గల ప్రతి రహస్యం తానెరిగి యుండగల ప్రజ్ఞను కలిగి యుంటాడని మనం దృఢంగా తీర్మానించ వచ్చును.

భగవంతుడంటూ ఒక మానవవిశ్వాసబిందువు ఉంటే, దానికి గల ప్రజ్ఞావిశేషంలో సనాతనత్వానికి సమానాంతరంగా సర్వజ్ఞత్వం ఉంటుందని మనం గమనించవచ్చును. మనం దర్శించగల - ఊహించగల - అన్నిటికన్న సనాతనుడైన శక్తికి ఆ అన్నింటిని గురించిన విషయసర్వస్వం విదితం అయియుంటుంది గదా. ఈ వాదవిధానంలో నైనా ఆ శక్తికి సర్వజ్ఞత్వం మనం ఆపాదించవచ్చును.

ఇటువంటి విశ్లేషణకు మించి, మానవకోటిలో అంతర్గత మయిన ఊహాచిత్రమొకటి పేర్కొని యీ వ్యాసం ముగిస్తాను. తర్కంధ్యాసలేని ప్రతి వ్యక్తి తన దైనందిన ప్రవర్తనలో ఒకసారియైనా అంటూ ఉంటాడు గదా, "ఏమో, భగవంతుడికే తెలియాలి" అని. సంభాషణక్రమంలో మనం వింటూఉంటాము; "నీవు ఎంత దాచినా భగవంతుడికి తెలుస్తూనే ఉంటుందిలే" యన్న వాక్యం. ఇందులో అంతర్గతమయిన భావం: సత్యం అన్నది సర్వపరిస్థితులను మించిన భగవద్గుణం. ఎంతదాచినా అది సూర్యరశ్మిలాగా ప్రజ్వలిస్తూనే ఉంటుంది, మబ్బులలో మనం ఎంత కప్పుజూచినా.

సత్యమన్నది సనాతంత్వంలోని ప్రముఖాశం. దానికి కాల సంచలనంతోను, మానవభావవైచిత్రితోను గల సంబంధం మన దృష్టికి ఎలాగోచరించినా, అచంచలమైన విషయమేమంటే అది ప్రకృతి - నిశ్చితం, భగవంతుడన్న ఊహకు అదొక ప్రముఖ ప్రతిబింబం.

---

చింటూ: నీకు అన్ని పరీక్షల్లో నూ సున్నలోస్తున్నాయి కదా. మీ నాన్న ఏమీ అనడా?

బంటూ : ఎందుకు అనడు. నన్ను తన్నడానికి చెయ్యి ఎత్తినప్పుడల్లా "pledge of allegence" చదూతా. ఎత్తిన చెయ్యి గుండెల మీద పెట్టుకుని అల్లా నిలబడి పోతాడు. మనం పారిపోతాం.

**Roopa Nampally**

**Weichert Sales Associate**

Weichert, Realtors®

EQUAL HOUSING OPPORTUNITY

MULTIPLE LISTING SERVICE MLS REALTOR



Your Local Neighborhood Specialist
Weichert Realtors
431 Route 18 East Brunswick, NJ 08816
732-547-7800 (Office)
732-397-9185 (Cell)
Website: www.roopanampally.net
E-Mail: nroopa@comcast.net
Fluent in Telugu and Hindi

SOLD Weichert Realtors

# *Internal Medicine Group*

**Board Certified**

Dr. Arvind Doshi M.D.
Dr. Priti Mehta M.D.
Dr. Sujatha Muppala M.D.

Health is the only everlasting wealth. An ounce of Prevention is worth a pound of cure

- High Blood Pressure, Diabetes and High cholesterol are "Silent Killers" and tight control will prevent heart attacks and stroke
- Hospital affiliations with St. Peter Hospital, JFK Medical Center and Princeton Hospital
- Learn the Secrets of Nutrition to achieve desired Weight Loss
- Learn about all the Cardiovascular risk factors responsible for clogging the arteries

**Office Hours:**

Monday – Friday : 9.00 AM to 5.00 PM
Saturday : 9.00 AM to 2.00 PM

5 Stanworth Road
Kendall Park, NJ 08824
Phone: (732) 297-2343

906 Oak Tree Road, Suite K
South Plainfield, NJ 07080
Phone: (908) 822-2277


(6 పేజీ తరువాయి) చదవనా? కథ చెప్పనా?" లాంటి ప్రశ్నలు అడుగుతూ ఎంతో అభిమానాన్ని చూపించారు. నిజం చెప్పొద్దూ, ఈ సర్జరీ ధర్మమా అని, నాకు బోలెడంత ఎటెన్షన్ వచ్చిన మాట మాత్రం నిజమే. ఆఫీసు పని, ఇంటిపనులు, పిల్లల పెంపకాల సాధక బాధకాలు ఎన్నున్నా మా అమ్మాయిలు, అల్లుళ్ళు, మనుమలు, అదేవిధంగా బంధుమిత్రులు నాకు చూపించిన ప్రేమాభిమానాలు మాత్రం నేను మరచి పోలేను. శారీరకంగా బాధ పడుతున్నా, మానసికంగా నాకు బలమిచ్చి త్వరలో కోలుకోడానికి చేయూత నిచ్చిన బంధు మిత్రులని తలచుకుంటూ.

**- భారతి**

**ఇక ఇది శ్రీవారి కథ:** ఇరవై ఏళ్ల క్రితం మా ఆవిడకు సర్జరీ అయినప్పుడు "మాఆవిడ సిక్ లీవు అయిపోయింది" అని నా కథ రాసుకున్నాను. ఆ కథ ఇప్పటికీ వర్తిస్తుంది. ఈ మాటు కూడా daily menu planning చేయ వలసి వచ్చింది. ఏ వంటలు ఫ్రిజ్ లో ఎన్నాళ్ళుంటాయి, ఏవి ఎప్పుడు తినాలి లాంటి విషయాలు ఆలోచించ వలసి వచ్చింది. మిత్రులు "ఏ వంటకాలు పట్టుకు రమ్మంటారు" అని అడిగితే, మొహంమాటం లేకుండా నాకు నచ్చినవి చెప్పడంలో తప్పు లేదు కదా! ఇరవై ఏళ్ళ క్రితం రాసిన రచనలో, "ఫోను చేసిన భవానిగారిని, కాకరకాయ కూర తెమ్మని చెప్పా, మా అమ్మ చేసే రెసిపీ ఇచ్చి" అన్నదానికి ఇప్పటికీ మామిత్రులు నన్ను వేళాకోళంచేస్తూనే వున్నారు.

మరొక విషయం రాసి ఆపేస్తా. ఇసారి సర్జరీ తరువాత కొన్ని రోజులు మా ఆవిడ కాళ్ళు విపరీతంగా నొప్పి పెట్టేవిట! వేడి కాపడం, చల్లకాపడం, Infra red heat/massager ఇవేవి పని చెయ్యలేదు. నాకు చిన్నప్పుడు రోజంతా పనితో అలసిపోయిన మా అమ్మకి కాళ్ళు పట్టడం గుర్తుకి వచ్చింది. అదే ఇప్పుడు పని చేసింది మా ఆవిడ విషయంలో. కాని, కాళ్ళుపట్టే సమయంలో "రాధా గోపాళం" సినిమా గుర్తుకొచ్చింది. ఆ సినిమాలో కృష్ణుడు చెబుతాడు గోపాళానికి రాధ కాళ్ళ దగ్గర కుర్చోవద్దని. గోపాళం వెంటనే కృష్ణుడితో అంటాడు "అవును జమున తన్నింది కదూ నిన్ను" అని. అప్పుడు కృష్ణుడు "అబ్బే, జమున తన్నింది మీ సినిమాలో, నిజంగా తన్నింది సత్యభామ" అంటాడు. ఆ సినిమాలో రాధ గోపాళంని తన్నింది (తన్నాలని కాదనుకోండి!) కానీ నా కథలో అటువంటి సంఘటన జరగలేదు (ఒకవేళ జరిగినా చెప్పడం బాగుండదు).







**With Compliments from:**

Cosmic
Stone & Tile Distributors
475 Jersey Avenue, New Brunswick, NJ 08901
Tel: (732) 937 5400 Fax: (732) 937 6969 www.cosmicstone.com

**Wholesale distributors of:**

***Slabs & Tiles of granite, marble, onyx, crystal glass & engineered stone &***
***Tiles of polished or glazed porcelain, ceramic & concrete***



**Raja Kanukollu**
**Broker Associate**

**Need a full-time, TOP PRODUCING, award winning Real Estate Broker?**

**Put experience to your advantage..... Call Raja!**

***Fluent in Hindi, Telugu and Tamil!!***

**Call Raja for a *FREE* Market Analysis....just 20 minutes of your time!**

Century 21
Real Estate for Your World

**John Anthony Agency**
**1815 Oak Tree Road**
**Edison, NJ 08820**

**Office: (732) 906-2300, x13**
**Cell: (732) 762-1076**
**rajaedison@hotmail.com**

***Meet Rajagopal Kanukollu.........***

- Century 21 Centurion Honor Society
- NJAR Silver Award 2005
- 15 Years Real Estate experience
- Broker Associate
- Centurion Award Winner (1999 - 2005)
- Trained in mortgage qualification
- Insurance licensed
- Serving Middlesex & Somerset Counties
- Edison resident for 20 years

# ESTHETIC DENTAL CARE

COMPLETE ORAL HEALTH SOLUTIONS

## Rajeev K. Upadya, DMD

**Columbia Commons, Suite 107**
**256 Columbia Turnpike**
**Florham Park, NJ 07932**
**(973) 822-1200**

***Designing the smile of your life… TO LAST A LIFETIME***

# నా ఇల్లెక్కడ?

**ముకుంద రామారావు, Hyderabad**


ఆ రోజు రాత్రి చలి ఎక్కువగా ఉంది. ఉండుండి చల్లగాలి చెవుల్ని చీలుస్తోంది. స్వెట్టర్లున్నా వణుకు పుడుతోంది. తలుపులూ కిటీకీలూ అన్నీ బిడాయించి మరీ కూర్చున్నాం. మా ఇద్దరికీ నచ్చే టీవీ కార్యక్రమాలు చాలా తక్కువగా ఉంటాయి. ఒక చానల్లో పాటల పోటీ రసవత్తరంగా సాగుతోంది. పిల్లలందరూ అద్భుతంగా పాడుతున్నారు. మేమిద్దరం అందులో లీనమయి భోజనం కూడా మరచిపోయాం.

ఉన్నట్టుండి అదిరిపడేట్టు కాలింగ్ బెల్ మోగింది. ఇంత రాత్రివేళ ఎవరై ఉంటారా? అని ఆశ్చర్యపోయాం. ఒకరి మొహాలొకరు చూసుకున్నాం. ఎవరు లేచి తలుపుతీయాలని కూడా దానర్థం. ఈ వేళప్పుడు మాఇంటి గేటు తాళం వేసే ఉంటుంది కాబట్టి బయట వాళ్లెవరూ వచ్చే అవకాశం లేదు. బహుశా పైపోర్షను వాళ్లేమో అనుకుంటూ తలుపు తీసాను... గేటు తెరిచే ఉంది. ఎదురుగా ఒక నడివయస్కుడు. ఆయన కొడుకులా ఉన్న అబ్బాయి. వారితో బాటు ఒక ముసలాయన. 'రావుగారూ గుర్తున్నానా? మీరు మాఇంటికి ఒకమారు వచ్చారు.' అన్నాడు నడివయస్కుడు. వాళ్లింటికి నేను వెళ్లానని చెబుతుంటే గుర్తు రాలేదంటే ఏం బాగుంటుంది? నా ముఖ కవళికలు గమనించి ఇంకొన్ని వివరాలు చెప్పాడు. దానితోనైనా నాకు గుర్తొస్తుందేమోనని.

'ఒకసారి మా వీధిలో ఉండే మీ మిత్రుడు శ్రీధర్ గారు మిమ్మల్ని మా ఇంటికి తీసుకొచ్చారు. మా ఇల్లు మీకు బాగా నచ్చింది కూడా. ఇప్పుడు మీ ఇల్లు చూశాక మీ శ్రీమతిని మా ఇంటికి ఎందుకు తీసుకురావాలనుకున్నారో అర్థమవుతోంది. మా ఆవిడని కూడా మీ ఇంటికి తీసుకు రావాలి. ఇద్దరికీ నచ్చే ఇంటీరియర్ డిజైనింగ్ ఇష్టంలా ఉంది. కాలక్షేపం బాగుంటుంది. మీ ఇద్దరితో బాటు మరొకాయన... ఆయన పేరు గుర్తులేదు. ఫ్రెంచిలో కవితలు రాసి తీసుకొచ్చాడు కదా.. మా ఆవిడకి ఫ్రెంచిలో మంచి ప్రావీణ్యత ఉందని తెలిసి .. ' ఇంకా ఏదో చెప్పాలని ప్రయత్నం చేసేలోగా, నాకే గుర్తొచ్చింది. 'అయ్యో మీరా సూరి గారు, సారీ వెంటనే గుర్తు పట్టలేదు. చాన్నాళ్లు అయింది మీ ఇంటికొచ్చి. అదీ ఒకే ఒక్కమారు కావడంతో మర్చిపోయాను. మరేమీ అనుకోకండి. ఏమిటిలా ఇంత రాత్రప్పుడు వచ్చారు' అన్నాను ఇంటీరియర్ డిజైనింగ్ ప్రస్తావనతో మా ఆవిడ మొహం వెలిగిపోయింది. 'ముందు వారిని లోనికి రానివ్వండి. తలుపు దగ్గరే ఆపేశారు' అంటూ 'రండి రండి ... బయట చలి, దోమలు' అంటూ లోనికి ఆహ్వానించి తలుపు మూసింది.

అందరం కూర్చున్నాక, 'నాకు తోడుగా మా అబ్బాయిని తీసుకొచ్చాను ... ఈ పెద్దాయన విషయయం మాటాడాల్సి ఉండి మీ ఇంటికి రావలిసి వచ్చింది' అన్నారు సూరి గారు. 'చెప్పండి .. ఎవరీయన?' అన్నాను ఆ పెద్దాయన వైపు చూస్తూ. ' దానికే వస్తున్నాను ... అన్నట్టు మీరు ఏదో సాఫ్ట్ వేర్ కంపెనీలో పనిచేస్తున్నట్టు చెప్పిన గుర్తు ...' 'అవునండి, కానీ నేను రిటైరై దాదాపు నాలుగయిదేళ్లయిపోయింది ... విషయం ఏమిటి చెప్పండి?' 'ఏమీలేదు, ఈ పెద్దాయన ఎవరో నాకు కూడా తెలీదు. గంట క్రితం మా ఇంటికొచ్చి తలుపు తట్టాడు. ఎవరు కావాలని అడిగితే మా ఇల్లు మా ఇల్లు' అంటున్నారు. ఇది ఆయన ఇల్లు కాదని నచ్చచెప్పి, ఎక్కడుంటారు ఏమిటి అని ఒక్కొక్కటీ ఆరాతీస్తూ పోతే నాకు అర్థమైందల్లా ఒక్కటి ... ఏవో మందులు కొనుక్కుందామని బయటకొచ్చి, తిరిగి ఇంటికి వెళ్లలేక ఇంటింటికీ తిరుగుతున్నారని. ఎన్ని ఇళ్లు తిరిగారో, ఎప్పట్నుంచి తిరుగుతున్నారో పాపం! కొడుకు సత్యం కంపెనీలో ఏదో పెద్ద ఉద్యోగమే చేస్తున్నాడని, పేరు రామబ్రహ్మం అని మాత్రం చెప్పగలుగుతున్నారు. ఆ రామబ్రహ్మం మీకేమైనా తెలుసేమోనని, లేదంటే మీకు దగ్గర్లో సత్యంలో పనిచేసే వాళ్లు ఎవరైనా ఉన్నారేమో అని మీదగ్గరకు తీసుకొచ్చాను'

విషయం అర్థమైంది. మేమిద్దరం కాసేపు ఏమీ మాటాడాలేక పోయాం. దారి తప్పిన ఆ ముసలాయన గురించి సూరిగారు పడుతున్న శ్రమ చూస్తే ఆశ్చర్యమనిపించింది. మాకారులో వారు చెప్పిన వీధులన్నీ ఇప్పటి వరకూ తిరిగాము, ఏదీ కాదం టున్నారు. ఏం చేయాలో తోచలేదు. చివరి ప్రయత్నంగా మీదగ్గరికి రావలసి వచ్చింది. వీరి ని ఎలాగైనా వాళ్లింటికి చేర్చగలుగుతే


Make
every
moment
precious.
SONA
JEWELERS
GIA
TACORI
16, Marconi Avenue, Iselin, New Jersey - 08830. Tel : 732 - 2832607, 2832501. Fax : 732 -2837383. E-mail : info@sonajewelers.com Website : www. sonajewelers.com

బాగుంటుంది ' సూరి గారి మాటలు వింటూ మధ్య మధ్యలో టీవీ వైపు చూస్తున్నాను. నా తీరు నచ్చక మా ఆవిడ వెంటనే టీవీ కట్టేసింది.

'నాకు తెలిసినవాళ్ళు, అందులోనూ సత్యంలో పనిచేసే వాళ్ళు దగ్గరలో ఎవరూ లేరండి' అని ఇంకా ఎవరైనా ఉన్నారేమో అని ఆలోచిస్తుండగా మా ఆవిడ గుర్తు చేసింది. వాళ్ల పెదన్నాన్నగారి అబ్బాయి రాజు అందులోనే చాన్నాళ్ళుగా పనిచేస్తున్న సంగతి. రాజు నంబరు వెదికి ఫోను చేస్తే, అది స్విచ్చాఫ్ చేయబడిందని మెసేజ్. అన్నీ తెలిసిన నాలాంటి వాడే కొంతకాలం మరెక్కడైనా గడిపి తిరిగి వస్తే గుర్తుపట్టలేనట్టుగా నగరం రోజురోజుకీ మారిపోతోంది. అలాంటిది ఈ పెద్దాయన ఇబ్బంది పడడంలో ఆశ్చర్యం లేదనిపించింది.

'ఒక పని చేద్దాం సూరిగారూ, వాళ్ల అబ్బాయి వివరాలు ఇంకేమైనా రాబట్టే ప్రయత్నం చేద్దాం' అని, పెద్దాయన వైపు తిరిగి 'మీరు అంతకు ముందు ఎక్కడ ఉండే వారండి? ' అన్నాను. విశాఖపట్నంలో ఒక వీధి పేరు ఇంటి నంబరుతో సహా చెప్పేడు. హమ్మయ్య అనుకున్నాను. 'ఇప్పుడెవరున్నారు ఆ ఇంట్లో ' అని అడిగితే 'ఇప్పుడెవరూ లేరు' అని సమాధానం. ఢీలా పడిపోయాను. రెండు నిమిషాలు ఆగి, ఎక్కడ ఉద్యోగం చేసే వారని అడిగా. దానికి చాంతాడంత సమాధానంగా కొన్నాళ్లు, మిలిటరీ అని, కొన్నాళ్లు, రైల్వే అని, కొన్నాళ్లు స్వచ్ఛంద సంస్థలని .. పొంతనలేకుండా ఏకధాటిగా ఆంగ్లంలో కూడా చెప్పేడాయన.

ఎటూ తేల్చుకోలేక, మీ స్నేహితులు బంధువులు, ఇక్కడ గాని, దూరంలో గానీ ఉన్నారేమో గుర్తు తెచ్చుకోండంటే .. కొన్ని పేర్లయితే చెప్పారు కానీ వాళ్ల ఫోను నంబర్లు ఏవీ గుర్తులేవన్నాడు. చెప్పిన పేర్లలో మాకు తెలిసిన ఒక పెద్దాయన ఉన్నారు. ఆ పెద్దాయన నంబరుకోసం వీళ్లనువాళ్లను అడిగి మొత్తంమీద సంపాదించగలిగాను. ఆయనకి ఫోనుచేసి విషయం చెబితే 'మీ ఇంట్లో ఉన్న ఆ పెద్దమనిషి ఎవరో నాకు తెలీదు. పైగా బంగారంలాంతి నిద్ర పాడుచేశారాని విసుక్కుంటూ ఫోను పెట్టేశాడు. మా ప్రయత్నంలో మేముండగా 'మీరంతా భోజనాలు చేశారో లేదో, కనీసం టీ అన్నా తాగండి, మీకు టీయా కాఫీయా ' అని ఒక్కొక్కర్ని అడిగింది మా ఆవిడ. ఇప్పుడేమీ వద్దన్నారు ఆ తండ్రీ కొడుకు. ఆ ముసలాయన ఏమీ చెప్పలేదు.

'మీరు భోజనం చేయండి, ఎప్పుడు తిన్నారో ఏమో, ఇంత చలిలో కనీసం స్వెట్టరైనా లేకుండా తిరుగుతున్నారు' అంది. ముసలాయనతో. 'అబ్బే వొద్దొద్దు, ఇంటికి పొయి తింటాను, మావాళ్లు నాకోసం తినకుండా ఎదురు చూస్తుంటారు. ఒక పని చేయమ్మా, వేడి పాలు, పంచదార ఎక్కువ వేయకుండా ఇవ్వు' అన్నాడు ముసలాయన. మా అవిడ ఎంతో సంతోష పడిపోయి ఐదు నిమిషాల్లో పాలు తీసుకొచ్చింది. ఆ పాలు ఎంతో ఇష్టంగా తాగాడు ముసలాయన. అప్పటికే సూరిగారికి ఇంటినుండి ఎన్ని ఫోన్లో! 'నువ్వేమీ వర్రీ అవ్వొద్దు. నా వెంట మనబ్బాయి ఉన్నాడు కదా! ఈ పెద్దాయన్ని వాళ్లవాళ్లకి అప్పగించి వెంటనే వచ్చేస్తాం. నీకు నిద్రొస్తే పడుకో. మాకోసం ఆలోచిస్తూ ఎదురు చూడొద్దద్దం' టూ సున్నితంగా చెప్పాడు.

చివరికి పోలీసి స్టేషనుకు తీసుకుపోయి అప్పగిద్దాద్దాం అనుకుని, వాళ్లు దీన్ని అంత సీరయస్ గా తీసుకోరేమో అన్న అనుమానం వేసి మళ్లీ వద్దనుకున్నాం. సమయం గడిచేకొద్దీ మాలో ఆందోళన ఎక్కువ కావడం మొదలైంది.ఇంత జరుగుతున్నా ముసలాయనలొ ఏవిధమైన ఆందోళన కనిపించకపోవడం మా అందర్నీ ఆశ్చర్యపరిచింది. మేమింతగా హైరానా పడుతున్నా తనకేమీ పట్టనట్టు నిశ్చింతగా కూర్చున్నాడు. పైగా ముఖంలో చెరగని చిరునవ్వు! ఈ మధ్యనే పరిచయమైన ఒక పోలీసాఫీసరు హఠాత్తుగా సూరిగారికి గుర్తొచ్చి 'చూద్దాం, ఆయన మంచివాడయితే ఏమి చేయాలో కనీసం సలహా అయినా ఇస్తాడు కదా' అని ఫోను చేశాడు. 'తానిప్పుడు శలవులో ఉన్నానని, అయినా మీరు ఫలానా వారికి కాసేపు పొయాక ఫోను చేయండని, ఈ లోగా తాను వారికి విషయం చెప్పి చూస్తానని, ఏ ఇబ్బందీ లేద'ని ఆయన ఇచ్చిన భరోసాతో కొంత ఊపిరి పీల్చుకున్నాం.

ఆయన చెప్పినట్టుగానే పదిహేను నిమిషాలు ఆగి, ఫోను చేస్తే, అట్నుంచి వచ్చిన వార్త మమ్మల్ని ఆనందపర్చింది. ఆ ముసలయన కొడుకు తన తండ్రికోసం ఇప్పటికే పోలీసుల్ని ఆశ్రయించాడని, మమ్మల్ని ఎక్కడికీ వెళ్లవద్దనీ, వాళ్లంతా మా

# SUBRAHMANYAM GANTI

## M.D., F.A.A.P

*Kind and gentle care for your child*

**Board Certified in Pediatrics**

Limited to infants, children and adolescents

***906 Oak Tree Road***
***Suite E***
***South Plainfield, NJ 07080***
**(908) 822-1181**

*OPEN – Monday to Saturday*
*Weekends & Evenings Available*

*By Appointment Only*
*Most Insurances Accepted*

*Affiliated to JFK, St. Peters & Robert Wood Johnson Hospitals*

ఇంటికే వస్తున్నట్టు సమచారం. వాళ్లు రాగానే పెద్దాయన కొడుక్కి గట్టిగా క్లాసు తీసుకోవాలని నిర్ణయించుకున్నాను. ఫోనులో చెప్పిన గుర్తుల ప్రకారం అరగంట తర్వాత పోలీసు వ్యాను, దాని వెనక మరో కారు మా గేటుముందు ఆగాయి. కారులోంచి ఒక యువకుడు దిగి, లోపలున్న ముసలమ్మ దిగడానికి చేయి అందించాడు.

ముసలాయన్ని చూడగానే ఆవిడ గొల్లుమంది. ముసలాయనలో ఏమీ చలనం లేదు. తప్పిపోయిన మాటలురాని చిన్న పిల్లాడిలా కనిపించాడాయన. ముసలాయన వాళ్ల తాలూకూ మనిషేనని అని దృఢపర్చుకున్న తర్వాత ఏవో కాగితాలమీద సంతకాలు పెట్టించుకుని పోలీసు వాళ్లు, మా పని అయిపోయిందన్నట్టు పోలీసులు వెళ్లిపోయారు. ఆ తల్లీ కొడుకు ఎంత యాతన అనుభవించారో వాళ్ల మొహాలు చూస్తేనే తెలుస్తోంది. 'మీ అందరికీ ఎలా కృతజ్ఞతలు తెలియచేయాలో తెలియట్లేదు. ఇంత రాత్రి, పైగా చలిలో ఆయన్ని ఇంటికి సురక్షితంగా చేర్చాలనుకున్నందుకు ఎన్ని ధన్యవాదాలు చెప్పినా తక్కువే. మీలాంటి వారి చేతిలో పడటం ఆయన అదృష్టం.. మా అదృష్టం 'అన్నాడు వాళ్లబ్బాయి చెమ్మగిల్లిన కళ్లతో నా చేతులు పట్టుకుంటూ.

'మీరు చెప్పే ధన్యవాదాలన్నీ ఈ సూరి గారికి దక్కాలి. ఎంత శ్రద్ధగా ఎక్కడా విసుక్కోకుండా మీ ఇంటికోసం వెదికింది ఆయనే. అయినా పెద్దాయన్ని ఎలా వదిలేసారో ఏమో మాకు అర్థం కావడం లేదు. కనీసం జేబులో మీ అడ్రస్సో, ఫోను నంబరో ఉండేలా చూసుకోవాలి కదా' కాస్త కోపంగా అన్నాను.

'అయ్యో బాబు, ఆయన్ని అలా ఎందుకొదిలేస్తాం. కంటికి రెప్పలా చూస్తున్నా ఎలా మాయమయిపోతారో మాకే ఆశ్చర్యంగా ఉంటుంది. నాకు మోకాళ్ల బాధ, ఎక్కువ దూరం నడవలేను. వీడేమో ఉదయం వెళ్లి రాత్రి ఎప్పుడు ఇంటికొస్తాడో వాడికే తెలియదు. ఆఫీసు కూడా దగ్గరేమీ కాదు. అలసిపోయి వస్తాడు. ఆఫీసులో ఉన్నా వాడి మనసంతా మామీదే ఉంటుంది. వీలున్నప్పుడల్లా ఫోను చేస్తూ ఏ ఇబ్బందీ లేదు కదా అని, గుచ్చి గుచ్చి అడుగుతూనే ఉంటాడు. మావాడి మాటలకు ఈయన విసుక్కుంటుంటాడు కూడా. ఏమి చేయాలి? అయినా ఇవన్నీ ఈయన కావాలని చేస్తున్నది కాదు. ఏవీ గుర్తుండవు. ఎన్ని మందులు వాడుతున్నా గుణం కనిపించడం లేదు. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా ఏదో ఒక ఇబ్బందిలో పడేస్తుంటారు మమ్మల్ని. ఇక మీరన్నట్టుగానే వివరాలు రాసిన కాగితాల్ని ఈయన జేబుల్లో పెడుతూనే ఉంటాం. అవన్నీ చించి ఏ చెత్తబుట్టలోనో పడేస్తుంటారు. వీడికి ఫోను చేద్దామంటే వీడొక పట్టాన ఎప్పుడూ దొరకడు. ఏవో మీటింగులని, సెమినార్లని, కస్టమర్లని ఏవేవో చెబుతాడు. ఎందుకురా నీకూ, మాకూ ఈ కష్టాలు. పెళ్లి చేసుకుని, మమ్మల్ని ఏ వృద్ధాశ్రమంలోనో పడేయ్ అంటే ఆ ఊసెత్తొద్దని కసురుకుంటాడు. అలుగుతాడు. ఏం చేయమంటారు? ఈ వయసులో సుఖం లేకుండా పోయింది.' కన్నీళ్లతో ఆవిడ గొంతు జీరబోయింది. ఇంక ఏమీ చెప్పలేక ఆగింది.

వాళ్ల అబ్బాయి – 'అమ్మా ... అదే వద్దన్నాను. నాన్న చూడు దర్జాగా ఎలా ఉన్నారో! దొరక్కపోతే ఒక బాధ , దొరికాక ఇంకొకటీనా? అయ్యా మీ అందరికీ మరోమారు కృతజ్ఞతలు. నా ప్రయత్నంగా ఇంట్లో నమ్మకంగా ఉండేవాళ్ల కోసం చూస్తున్నాను, దానితో బాటు నాన్నని ట్రాక్ చేయడానికి 'బాడీ' లో అమర్చే ట్రాన్స్మిటరు రిసీవరు యంత్రాలు ఏ విధంగా పనికొస్తాయో అని కూడా నిపుణుల్ని డాక్టర్లనీ సంప్రదిస్తున్నాను. ..

'ఒకపక్క వాళ్లమ్మని ఓదారుస్తూనే మరోపక్క తాను చేస్తున్న ప్రయత్నాల గురించి మాతో చెప్పేడు. నాణేనికి మరో వైపు విషయం స్పష్టమైనాక ఎవరైనా ఏమి మాటాడగలరు. ఈ కాలంలో కూడా అమ్మానాన్నలపై ఇంత శ్రద్ధ చూపిస్తున్న ఆ అబ్బాయిని చూస్తే గర్వంగా అనిపించింది. నిద్ర కళ్లతో తూగుతున్న కొడుకుని చూస్తూ 'సరే నేను వెళతాను మరి ' అన్నారు సూరి గారు.

తల్లీ కొడుకులతో పాటు మేమిద్దరం ఆయనకి మనస్ఫూర్తిగా నమస్కరించాం. సూరిగారి మొహంలో ఆనందం కంటే నిండైన తృప్తి కనిపించింది. వెళ్తూ వెళ్తూ ఆ పెద్దాయనతో 'మీ ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోండి' అని చెప్పి వెళ్లేడు. అవీ ఇవీ మాట్లాడి ఆ ముసలాయన్ని, తల్లీ కొడుకుల్ని సాగనంపి ఇంట్లోకి వచ్చాం. ఒక మంచి పనికి మా ఇల్లు వేదికయినందుకు



# Would you like to straighten your smile?

## 5 Reasons why braces at our orthodontic practice is right for you

★ ***Ask Friends and Neighbors who they use or who they've heard is the best.***
We've earned our reputation in the community with over 25 years of more than satisfied parents and patients. We're confident that when you ask... our name will be the one they mention.

★ ***The Atmosphere is one that your child likes and you like.***
Ours is a friendly, family atmosphere (Check us out...Anytime)

★ ***The Doctor always communicates with the patient and parent.***
You always receive clear, consistent and understandable communication ... Every Visit!

★ ***Your needs are considered when scheduling and rescheduling appointments.***
We're open 5 days a week, and we have early AM (7am) and evening hours (until 9:00 p.m.) available weekly to accommodate your child's after school activities and/or your hectic schedule.

★ ***You receive assistance with insurance and payment plans.***
We offer in-house interest free budget plans and we can charge your credit card, debit card or flex card monthly for your convenience. We also participate with Care Credit.

We Are In-Network providers with: **and many more**

Sterritt, D'Avanzo, Vives
RARITAN VALLEY
Orthodontics

Somerville/Bridgewater
Branchburg
901 U.S. Hwy 202
Raritan, NJ 08869
908-231-1860
**www.fivestarorthodontics.com**

# $500 off Orthodontic Treatment

Must present this ad at consultation. Not valid with any other offer or prior services.
offer expires July 31, 2011

సంతృప్తిగా అనిపించింది. అంతసేపూ చలిగాలిలో ఉన్నామని, దోమలు కుడుతున్నాయని స్పృహ లేదు మాకు. ఇంతలో మా ఆవిడ 'మీరేమీ అనుకోనంటే నేనొక విషయం చెబుతాను' అంది. 'ఏమిటి?' అన్నాను. 'ఏమీ అనుకోనంటేనే' అంది మళ్లీ. 'చెప్పేదేదో చెప్పు ఎందుకిదంతా' అన్నాను కాస్త విసుక్కుంటూనే. 'ఏమీ లేదు, అత్తయ్య కూడా ఇలాగే ప్రహరీ గోడ బయట నుండి ఇళ్లలోని పూలు కోసుకురావడానికి వీధుల్లోకి వెళ్లే వారు, మీరంతా వెళ్లి వెదికి వెదికి ఆమెని తీసుకొచ్చేవారు ... గుర్తుందా?' అంది మా ఆవిడ. 'అవునవును, ఒక్కోమారు భుజాల మీద ముళ్లు గీరుకుపోయి ఉండేవి. ఎందుకమ్మా నీకా పూలు, ఇంట్లో ఉన్నాయి కదా, లేదంటే కొని తెస్తానంటే విచిత్రంగా నవ్వేది పోరా వెధవా అన్నట్టు. ఇప్పటికీ ఎవరైనా వయసు్సు మళ్లినవాళ్లు అలా పూలు కోయడం చూస్తే అమ్మే గుర్తుకొస్తుంది' అన్నాను సాలోచనగా తలూపుతూ.

దాన్ని సాగదీయడం ఇష్టం లేకనో ఏమో, ఆమె ఇంకేమీ మాట్లాడలేదు. కానీ, నేను కూడా కొన్నాళ్లకు అలా అయిపోతానేమో నన్న భయం, ఆమె కళ్లలో కనిపించింది నాకు.

# స్వెట్టర్

**- చింతపల్లి గిరిజా శంకర్**

నాకు ఇరయై ఐదు ఏళ్ళు వచ్చేదాకా నేనెప్పుడూ స్వెట్టర్ వేసుకోలేదు ఒక్క క్రికెట్ ఫీల్డ్ లో తప్ప. కాలేజ్ క్రికెట్ టీమ్ కి పదేళ్లు ఆడుంటాను. క్రికెట్ ఆడేటప్పుడు స్వెట్టర్ ఎందుకు వేసుకునే వాళ్ళమో తెలియదు. కానీ టెస్ట్ ప్లేయర్స్, రంజీ ప్లేయర్స్ వేసుకుంటారని మాత్రం తెలుసు. ఆ రోజుల్లో టీవీలు లేవు. రేడియో కామెంటరీ గాని, ప్రత్యక్షం గా చూట్టం గానీ జరిగేవి. రేడియోలో కామెంటేటర్ "..and now he takes off his sweater and prepares to bowl" అనో, లేదా ఇంగ్లండ్ లో మాచ్ జరుగుతుంటే "it's a two sweater weather" అని వింటూ వుండేవాళ్ళం. కానీ స్వెట్టర్ ఎందుకు వేసుకుంటారో దానికి సైంటిఫిక్ రీజన్ ఏమిటో తెలియదు. కాలేజీలో...., మెడికల్ కాలేజీలో అలా వేసుకోవటమే తప్ప అసలు నిజంగా చలి పుట్టి స్వెట్టర్ వేసుకున్న పాపాన పోలేదు....అంటే 1967 దాక. అసలు నేను ఆంధ్ర రాష్ట్రం విడిచి ఎప్పుడూ ఎక్కడకు వెళ్ళిందీ లేదూ.

1967 లో నాకు కర్నూల్ మెడికల్ కాలేజ్ లో ఉద్యోగం వచ్చింది. అదే నా మొదటి సాలరీడ్ జాబ్. ఇంకా పెళ్ళి కాలేదు. నలుగురం బ్రహ్మచార్లం కలిసి రోసా అనే కర్నూల్ సబర్బ లో ఓ ఇల్లు అద్దెకు తీసుకున్నాం. కాలేజీకి రోజూ రెండు మైళ్ళు సైకిల్ మీద వెళ్ళే వాళ్ళం. బాచిలర్స్ ము కాబట్టి సాయంత్రాళ్ళు వేరే పని లేక కొండారెడ్డి బురుజు మీదుగా పెద్ద బజారుకి వెళ్ళే వాళ్ళం. ఆ రోజుల్లో కర్నూల్ పెద్ద నగరం కాదు. రోడ్ల మీద బట్టలు, పుస్తకాలు ఇత్యాది అమ్ముతూ వుండేవారు. నాలుగు సినిమా హాళ్ళు వుండేవి. ఎన్టీ. రామారావు చాలా పాపులర్.......మళ్ళీ మాట్లాడితే "దేముడు ". ఆయన సినిమా రిలీజ్ అయ్యే రోజు పొద్దున్నే ఎన్టీ ఆర్ పోస్టర్ కి పూజలు చేసి దారిన పొయ్యే వాళ్ళందరికీ ప్రసాదం పంచి పెట్టేవారు! కొంతమంది చదువుకున్నవాళ్ళు గానీ, అక్కినేని నాగేశ్వర్రావు ఫాన్స్ గానీ ప్రసాదం తిరస్కరిస్తే అభిమానుల చేత దెబ్బలు తిన్న సందర్భాలు కూడా వున్నాయి. (నేనెప్పుడూ దెబ్బలు తినలేదు. మీరు నా మాట నమ్మాలి!)

ఒక రోజు ఆ పెద్ద బజార్ లో తచ్చాడుతుంటే అక్కడ నాకు, నా ఫ్రెండ్ గణేష్ కి రోడ్డు మీద పెట్టి అమ్ముతున్న స్వెట్టర్లు కనపడ్డాయి. డిసెంబర్ నెల, రాత్రిపూట కాస్త చలిచలి గా వుందేమో మా ఇద్దరికీ ఫుల్ స్లీవ్స్ స్వెట్టర్..... గోధుమరంగు విత్ క్రికెట్ స్ట్రిప్స్ మీదకి మనసు మళ్ళింది. ఒకళ్ళ మొహాలు ఒకళ్ళు చూసుకున్నాం. బేరానికి దిగాం. వాడు అయిదు రూపాయలు చెప్పాడు. ఎంత చౌకో అని అనుకుంటున్నారేమో, అది 1967.....అక్కడ ఎవ్వడు స్వెట్టర్ కొనడు... పైగా రోడ్డుమీది సరుకు... క్వాలిటీ ఎవడికి తెలుసు.... సరే బేరమాడి మూడున్నర కి కొనుక్కొని సంతోషంగా సైకిల్ ఎక్కి ఇంటికి వచ్చాం.

ఇంక అక్కడినుంచీ ఎప్పుడెప్పుడు చలి "బాఘూ" వేస్తుందా, ఎప్పుడు స్వెట్టర్స్ వేసుకుని క్రికెట్ స్టార్స్ లాగా షయిన్ అయిపోదామా అని ఎదురు చూస్తున్నాం. కాళిదాసు కాబోలు చెప్పాడు మనకి ఆరు ఋతువులని. అవి ఆయనకు కనబడాల్సిందే! మాకు తెలిసింది రెండే ఋతువులు, ఎండాకాలం!

మండే కాలం!! ఎప్పుడు వేసుకోవాలీ సరికొత్త స్వెట్టర్లు?? కాలేజ్ కి వేసుకెళ్దామంటే అక్కడ మళ్ళీ దీనిమీద తెల్లకోటు వేసుకోవాలి....మరీ వుక్క పెట్టేస్తుంది....విప్పితే ఆడవాళ్ళ (అంటే మా క్లాస్ మేట్స్ మరియు అందమైన నర్సులు) ముందు పరువు పోతుంది. అందుకని చాలా రోజులు దాన్ని వేసుకోవడానికి ఛాన్స్ రాలేదు. పోనీ రాత్రి పూట వేసుకుందామంటే అక్కడ రాత్రి కూడా చలి లేదు. పైగా అక్కడ పడుకునే వెదురు మంచాలకి నల్లులు బాగా పట్టి యమ బాధ పెడుతున్నాయి (ఆ మంచాలు కర్నూల్ స్పెషల్! వెదురు తడికతో చేస్తారు. నాలుగు లేక అయిదు రూపాయలకు అమ్ముతారు. మా ఫ్రెండ్ చెప్పినట్టు ....ప్రాణం పోతే దాని మీదే తగలెయ్యవచ్చు).

ఒక రోజు మాకొక బ్రహ్మాండమైన ఐడియా వచ్చింది. సెకండ్ షో కి వెళ్తే కొంచెం చలి వెయ్యచ్చు. సరే ఓ శుభ ముహూర్తాన సెకండ్ షో కి స్వెట్టర్ వేసుకుని సైకిల్ (గుర్రాల) మీద స్పీడుగా తొక్కుకుంటూ మూడు మైళ్ళ దూరాన వున్న సినిమా హాలుకు చేరాము. అక్కడికి చేరేటప్పటికి ఎక్సర్సైజ్, ఉత్సాహం, బయట వేడి .....అన్నీ కలిసి వుక్క పెట్టేసింది. లోపల చొక్కా తడిసిపోయింది.....స్వెట్టర్ కూడా ఒక రకమైన వాసన వేస్తోంది. సైకిల్ స్టాండ్ లో పెట్టేసి, టికెట్ తీసుకుని గబగబా బాల్కనీ వైపు వెళ్ళాం, హాయిగా ఫాన్ కింద కూర్చుందామని. అక్కడ సినిమా హాళ్ళలో ఆ టైములో సెకండ్ షో కి ఫాన్లు ఆపేస్తారట " ఛలి అని ", హతోస్మి. ఇప్పుడేం దారి?

ఎంత కష్టపడ్డా, ఎక్కడ కూర్చున్నా గాలి రావడం లేదు. లోపల బట్టలు చెమటతో తడిసి ముద్దయి పోయాయి. ఒళ్ళంతా చెమట. పోనీ అక్కడి అటెండర్ ని ఫాన్ వెయ్యమందామా అంటే, వాడు మమ్మల్ని దేభ్యాల్లా చూసి "ఆ స్వెట్టర్ విప్పండయ్యా" అనవచ్చు. విప్పితే పరువు పోవచ్చు. తడిసిన బట్టల్తో షయిన్ తగ్గవచ్చు. ఒకవేళ సినిమా బాగోలేదని బయటకొస్తే (అది ఎన్టీర్ సినిమా ......దెబ్బలు పడినా పడవచ్చు..) ఏమిరా దారి అని ఆలోచించి ఎలాగో ఇంటర్వెల్ దాకా ఆగాం. వెంటనే బయటికివచ్చి, లఘుశంఖ కి బయటికి వెళ్ళే ధీరుళ్ళాగా, స్టైల్ గా నడుస్తూ, గేట్ పాస్ తీసుకుని (సైకిళ్ళు తీసుకుంటే దెబ్బలు పడతాయేమో నని.... బతికుంటే రేపు తీసికెళ్ళచ్చులే.... అని ) గేటు వాడు కనుమరుగు కాగానే రిక్షా ఎక్కి కొంపచేరాం. ఇంటికి వెళ్ళాక "చల్ల్ ల్ ని " నీళ్ళతో స్నానం చేసి ఫాను కింద కూచుంటే పోయిన ప్రాణాలు తిరిగి వచ్చినంత పనైంది.

మళ్ళీ స్వెట్టర్ ముట్టుకుంటే వొట్టు ! ! !

## అన్వేషణ

**- నిషిగంధ**

చాలాకాలమైంది
నన్ను నేను పారేసుకుని!
ఆకాశ మైదానాల
ప్రాచీన ఎడబాటు మధ్య
గుత్తులుగా రాలిన
మోదుగపూల గుట్టల్లో
కావాల్సిందేదో కనిపించకుండా
పోయినప్పుడు..
విరామంలేని వెతుకులాట
విసుగులో
అనుకోకుండా

నువ్వు కలిసినప్పుడు..
అక్కడే......
నన్ను నేను వదిలేసుకున్నాను..
నీక్కావాల్సిన దారేదో
నాకే తెలుసన్నట్టు
చీకటి లోయల్లో..
ఊహించని మలుపుల్లో
గుండెచప్పుడు దీపం చేసి..
అడుగడుగూ
అతి శ్రద్ధగా వేయించి...
అలసట తీర్చుకుందామనుకునే లిప్తలో..

వడివడిగా
వెళ్ళిపోతున్న నువ్వు..
గమ్యం చూసిన
ఆనందమనుకుంటాను!
నే మళ్ళీ వెనక్కి వెళ్ళి
నన్ను నేను వెదుక్కోవాలి..
ఎప్పటికైనా..
కనీసం
ఈ జీవితకాలంలో!

# అభినవ పోతన వరదాచార్యులు (శతజయంతి సందర్భంగా)

- **తుమ్మూరి రామమోహనరావు**

"గుండెలోన రసవదర్థ భాండమ్ములు కలవాడా!
గొంతులోన పుంస్కోకిల కూజితములు కలవాడా!
నిన్నే మని వినుతింతును అన్నా! వరదన్నా!
నీ మనసు వెన్న తనువు వెన్న మాటతీరు వెన్న"

అని జ్ఞానపీఠ పురస్కార గ్రహీత పద్మశ్రీ సి. నారాయణ రెడ్డి వరదాచార్యులను వినుతించారు. తెలంగాణా కవులలో అగ్రేసరుడయిన శ్రీమాన్ వానమామలై వరదాచార్యులు పుంభావ సరస్వతి, వాగీశ్వరీ మంత్ర వరసిద్ధి పొందినవారు. తన జీవిత చరిత్రను వ్రాసుకోవడానికి పోతనయే మళ్లీ పుట్టినట్లుగా "పోతన చరిత్రము" కావ్య రచన గావించి అభినవ పోతనగా ప్రసిద్ధిగాంచినవారు. పులకించి పోయే విధంగా పురాణ కాలక్షేపం చేయగల జనకులు బక్కయ్య శాస్త్రి గారి సంగీత సాహిత్యాలను పుణికి పుచ్చుకొని, మాతృమూర్తి సీతాంబ నుండి సౌజన్యమును గైకొని కావ్య రచన, కావ్య పఠనములను పండిత పామర జన రంజకంగా అలరించిన సవ్యసాచి. తెలంగాణా యాసను, బాసను, సంస్కృతీ వికాసాలను తన కావ్యాలలో రంగరించి తెలంగాణా మాండలికానికి కావ్యగౌరవం కల్పించిన మహనీయుడు. అనితర సాధ్యమైన భోగినీ లాస్య వృత్తాంతము సశాస్త్రీయంగా కమనీయంగా రచించి ప్రపంచ సాహిత్య చరిత్రలోనే నాట్యమును గురించిన అద్భుత రచనగా తీర్చిదిద్దిన కవి వరేణ్యులు.

పుట్టింది ఓరుగల్లులోని మడికొండ. స్థిరపడింది పూర్వజుల వూరైన ఆదిలాబాద్ జిల్లాలోని చెన్నూరు. ఉత్తర వాహినీ గోదావరి తీరాన సాహితీ గోపురమై నిలచిన వరదన్న రైతన్నను రాజుగా చేసి కావ్యంగా మలచిన అభ్యుదయ కవి. అటు దైవ భక్తిని, ఇటు దేశ భక్తిని సమంగా చాటిన వైతాళికుడు. గాంధీమహాత్ముడు, రవీంద్రకవి వంటి మహాత్ముల సందేశాలనదించిన ప్రబోధ కవి. మణిమాల, ఆహ్వానం, జయధ్వజం, విప్రలబ్ధ వారి సామాజిక స్పందనకు మచ్చు తునకలు. మరాఠీ భాషలో ప్రాచుర్యం పొందిన "గీత్ రామాయణ్"ను మూలకావ్యాన్ని మించిన రీతిలో అను సృజన గావించిన వారి ప్రతిభ అనన్య సామాన్యం. నైజాం నిరంకుశత్వానికి, బ్రిటిష్ పాలకుల అసురత్వానికి నిరసనగా రచనలు గావించి ఉద్యమ స్ఫూర్తిని కలిగించిన దేశ భక్తులు, స్వాతంత్ర్య సమరయోధులు మన వానమామలై.

అరువదేండ్ల పండుగ సందర్భంగా కోరుట్లలో వారికి జరిగిన సన్మానం అపూర్వం. నాటి ముఖ్యమంత్రి మాన్యులు పి.వి. నరసింహారావు గారు వరదాచార్యులకు కాలికి గండపెండేరం తొడిగిన దృశ్యం నాడు అల్లసానికి రాయలు అలంకరించిన సందర్భం తలపించే విధంగా వున్నదని కన్నులారా గాంచిన వారి ఉవాచ. వైశాలిని మహానాటకము రచించి "అభినవ కాళిదాసు"గా పేరొందిన వరదన్నను వారణాసిలోని సంపూర్ణానంద సంస్కృత విశ్వ విద్యాలయంవారి వాచస్పతి పట్టం గౌరవ డి.లిట్. పట్టం వరించాయి. ఆయన రచనా వైశిష్ట్యానికి ఉత్ప్రేక్షా కవి చక్రవర్తి, కవివతంస, కవి సిరోవతంస, మహాకవి శిరోమణి వంటి బిరుదులు లభించటమే గాక పలు సత్కారాలు, సన్మానాలు జరిగినవి. శ్రోతనలలరించే కమనీయ కావ్యగానానికి పెట్టింది పేరు. అనేక విద్వత్సభలలో, ఆకాశవాణిలో ఆయన మధుర కంఠస్వరం మారుమ్రోగేది ఆరోజుల్లో.

"ఒక ఉపిరి తిత్తిని మిత్తికి కబళముగా నొసంగి
విలవిలలాడెడు శబ్దమ్ముల కూపిరి పోసినావు
బువ్వకు సరిపోవునన్ని గవ్వలు లేకున్న గాని
మవ్వపు కైతలు రచించి రవ్వలు రాల్చితివి నీవు"

సినారె గారన్నట్లు క్షయవ్యాధి నోకి చచ్చి బ్రతికిన వరదన్న తన జీవితాన్ని రచనా వ్యాసంగానికే అంకిత మొనర్చిన మహామహుడు. చెన్నూరులో ఉపాధ్యాయ వృత్తి నిర్వర్తిస్తూ అనేక మంది శిష్య ప్రశిష్యులను తీర్చిదిద్ది వారికి ఆరాధ్యదైవమయిన అసమాన ప్రతిభాశాలి. వారి పాండిత్య ప్రకర్షకు వారిని శాసన మండలి సభ్యు పదవి అలంకరించింది. కేంద్ర సాహిత్య అకాడమీ భారతీయ సాహిత్య నిర్మాతలలో ఆచార్యుల వారిని ఒకరిగా గుర్తించి వారి జీవిత చరిత్రను ప్రచురించటం వారి ప్రతిభకు నిదర్శనం. అరవైకి పైగా రచనలు గావించిన ఈ మహాకవి చేపట్టని ప్రక్రియ లేదు. స్పృశించని వస్తువు లేదు.

This Page is sponsored by Pediatric and Adolescent Care Associates

Pediatric and Adolescent Care Associates

**Ravi S. Chennapragada, MD, FAAP**

Board Certified in Pediatrics
Experienced and individualized care

Daytime, evening, or weekend appointments available

On call 24 hours a day, 7 days week for emergencies
Free pre-natal consultation
Most insurance plans accepted

Attending pediatrician at:
Robert Wood Johnson University Hospital ▪ St. Peter's Medical Center
JFK Medical Center ▪ Somerset Medical Center

▪ Two convenient locations ▪

676 Route 202-206 North, Building 2
Bridgewater, New Jersey
(908) 927-1155

1667 Oak Tree Road
Edison, New Jersey
(908) 927-1155

కవి యొక్క మహోత్కృష్ట స్థానాన్ని సింగ భుపాలునిచే పలికించిన వరదాచార్యుల వారి పద్యం అక్షరాల వారికే అన్వయిస్తుంది.

“మహినస్తమించిన మార్తాండబిబంమ్ము
క్షయమెరుంగని పూర్ణ చంద్రంముండు
విలయమ్ముసందని విశ్వమ్మునకు స్రష్ట
యక్షరలక్ష్మికి నాత్మవిభుడు
అంతరాత్మను దాన మాడించు స్వర్గంగ
కాలవాహినిగెల్చు ఘన విజేత
కమ్మని రసమిచ్చు కరగని కలకండ
జనుషాంధునాత్మదర్శక ముకురము
దేవ మాన స్థావర తిర్యగాళి
సమత నిజకావ్యకృత  పర్ణశాలనుంచి
యక్షరామర పదువుల నంద జేయు
వరదుడే కవీంద్రుడన వేయి వాక్కులేల

‘వరదుడె’ అను శబ్దానికి వరములొసంగువాడె యనుటకంటె వరదాచార్యులె యని చెప్పుట యుక్తముగా వుండు నని పోతన చరిత్రమునకు తోలి పలుకు వ్రాసిన డా. దివాకర్ల వెంకటావధాని గారి అభిప్రాయం. విశ్వనాధ, చెళ్ళపిళ్ళ, వడ్లమూడి, కప్పగంతుల, తాపీ ధర్మారావు, మాడపాటి, నటరాజ రామకృష్ణ వంటి పండితుల మన్ననలు పొందిన మన వానమామలై  దాశరధి, కాళోజీ, పల్లా దుర్గయ్య, బిరుదురాజు రామరాజు, సినారె, పి.వి. నరసింహారావు, బూర్గుల రామకృష్ణారావు ప్రభ్రుతులకు ఆత్మీయులు. వారి అంతేవాసి, వారి జీవితము రచనలపై సిద్ధాంత వ్యాసము సమర్పించిన అందే వెంకటరాజము ఆచార్యుల అనుగ్రహము పొందిన ధన్యుడు. స్పురద్రూపం, మధురగాత్రం, నిరాడంబర వ్యక్తిత్వం, సమభావం, సచ్చీలం, సౌహార్ద్రం కలగవలసిన ఆచార్యుల వారు పరిచయమున్న ప్రతి వారికీ ఆత్మీయులు, తెలిసిన ప్రతి వారికి **ప్రాతః స్మరణీయులు**. ***

---

**రాజేష్ :** న్యూటన్ ఆపిల్ పండు కింద పడగానే కిందకు ఎందుకు పడిందని ఆలోచించాడు. మరి నువ్వైతే.

**గిరీష్ :** పడగానే తినేసి రెండోది ఎప్పుడు పడుతుందా ... అని ఆలోచిస్తాను.

**గోపి :** ఇక మీదట డ్రింక్ ముట్టుకోనని ప్రణామం చేశావు కదరా.

**రాము** : అందుకే డ్రింక్‌ని ముట్టుకోకుండా స్ట్రాతో తాగుతున్నాను!!!


For the if in life®
Employee Benefit Plans
Executive Benefit Plans
Pension & Profit Sharing Plans
401(k), 403(b), SEP, 412(i) Plans
Health Insurance
Business Buy Sell Insurance
Commercial Insurance
Life Insurance
Long-Term Care Insurance
Disability Income Insurance
IRA, Roth IRA & Annuities
Retirement Planning
Estate Conservation Strategies
Auto and Home Insurance
MetLife®
One Blue Hill Plaza, 2nd Floor
P.O Box 1666, Pearl River, NY 10965
www.joseph.metlife.com
Tel. : 845-620-3115
Cell. : 845-323-3666
Get a Quote FREE
George Joseph
Financial Services Representative
Investment Adviser Representative
e-mail: gjoseph@metlife.com
CA Lic.# OE85378
Metropolitan Life Insurance Company(MLIC), New York, NY 10036.
Some health insurance products offered by unaffiliated insurers through the Enterprise General Insurance Agency Inc.(EGA), 300 Davidson Avenue Somerset, NJ 08873-4175.
Securities and investment advisory services offered by MetLife Securities, Inc. (MSI) (member FINRA/SIPC), and a registered investment advisor. Auto and Home Insurance offered by Metropolitan Property and Casualty Ins. Co. (Met P&C®) and affiliates, Warwick, RI. MLIC, the EGA, MSI and Met P&C® are MetLife companies.
L1210150024[exp0112][AZ,CA,CT,FL,GA,MA,MD,NC,NJ,NY,OK,PA,TX,VA]

# హెల్తీ ఫుడ్డు

శ్యామలాదేవి దశిక, North Brunswick, NJ

ఏమిటీ, ఇక నుంచీ మీట్ లు - మసాలాలు మానేసి రొట్టెలు - రాగిసంకటీ తింటారా?! వున్నట్టుండి ఈ మార్పేవిటిటా?

మీ ఫుడ్ హబిట్స్ మార్చుకోకపోతే ఇంక లాభం లేదని డాక్టరు గట్టిగా వార్నింగ్ ఇచ్చాడా, అదీ సంగతి అలా చెప్పండి! అవున్లెండి శంఖంలో పోస్తేగాని తీర్థం కాదుకదా! నేను ఇన్నాళ్ళ పట్టీ చెపుతున్నా నా మాట ఎక్కిరాలేదు, ఇప్పుడు ఆ డాక్టర్ వాడు నాలుగు చివాట్లేసి చెపితే గాని, మీ బుర్రకు ఎక్కలేదు! కాస్త జిహ్వా చాపల్యం తగ్గించుకోండీ, హెల్దీ ఫుడ్ తినటం అలవాటు చేసుకోండీ అంటే నా మాట అర్థం చేసుకున్నారా? ఏమన్నా అంటే " ఐ వాంట్ టు ఎంజాయ్ మై లైఫ్ ....... ఐ వాంట్ టు ఈట్ వాట్ ఐ లైక్...... అంటూ పాట మొదలు పెడతారు. ఏమిటీ రోజు ఒకే రకం ఫుడ్డు కాకుండా అన్ని రకాలు తినే వాళ్ళు చాలా ఆరోగ్యంగా, హాపీగా వుంటారని రీసెర్చ్ లో తేలిందా? బిడ్డకు తల్లిపాలే శ్రేష్టమని "బ్రేకింగ్ న్యూస్" అంటూ చెపుతూ వుంటారు అలాగే వుంది ఇది కూడ! ఆ మాట చెప్పటానికి రీసెర్చ్ లు, సైంటిస్టులు ఎందుకుటా మా వూళ్ళో ముసలమ్మను అడిగినా చెప్తుంది. అంతే లెండి బాగా చదువుకున్న వాళ్లకు మళ్ళీ ఇంకో చదువుకున్నవాడు చెప్తే గానీ చెవికి ఎక్కదు. నాటోటిది చెప్తే నీకేం తెలుసూ అని కొట్టిపారేస్తారు. విదేశాలు వెళ్ళిన వాళ్ళు దేశంలో వుండే వాళ్ళను తేలిగ్గా చూసినట్లు, పట్నాల్లోవుండేవాళ్ళు చిన్న వూర్లలో వుండే వాళ్ళను చిన్నచూపు చూస్తారు. అది మాకు బాగా అనుభవం!

మా పెద్దక్కయ్య పెళ్ళైన కొత్తల్లో ఓ రోజు హటాత్తుగా మా బావగారు దిగారట. ఉన్నట్టుండి వచ్చిన అల్లుడికి అమ్మ ఇంట్లో వున్న జొన్న రవ్వతో వుప్మా చేసి పెడితే "ఇదేం వుప్మా మీ వాళ్ళకు బొత్తిగా మర్యాద తెలీదు అంటూ" అక్కతో ఫిర్యాదు చేస్తూనే ప్లేటు ఖాళీ చేసారట మా బావగారు! మా రెండో అక్క పెళ్ళిలో విడిదికి అరిశలు, మినుములుతో చేసిన సున్నివుండలు పంపిస్తే "ఇవి మీ అమ్మాయిలాగే రంగు తక్కువగా వున్నాయి" అంటూ హాస్యాలాడి మా పట్నం వాళ్ళకు పంచదార పిండివంటలే కావాలని పట్టుబట్టారు! మా వదిన కాపరానికి వచ్చిన కొత్తల్లో మేము దొడ్లో కాసిన బొప్పాయి పండు కోసి ముక్కలు పెడితే అవి చూసి ఒకటే నవ్వటం మొదలు పెట్టింది! సిటీలో అద్దె ఇంట్లో పెరిగిన మా వదినకు అది ఏమిటో కూడా తెలియదుట!

ఇక నా దగ్గరికి వచ్చేసరికి పెళ్లి హైదరాబాద్ లోనే చెయ్యాలని హోటల్ వాళ్ళకే కేటరింగ్ ఇవ్వాలని మీ వాళ్ళు ముందే కండిషన్ పెట్టారు. అప్పట్లో కేటరింగ్ కొత్త అవటంతో అందరూ మన పెళ్లి చూడ్డం కంటే ఆ హోటల్ వాడిచ్చే ఫుడ్ కొసమే వచ్చారు!

మీ ఇంట్లో అల్లుడ్ని ఎలా చూసుకోవాలో తెలీదు, ముసలి వాళ్లకు పెట్టినట్టు "గోధుమ రవ్వ వుప్మాలు, దిబ్బరొట్టెలు ...... పెట్టి మర్యాదలు చేస్తారు" అన్న మా పెద్ద బావగారే ఇప్పుడు "మా ఇంట్లో బ్రౌన్ రైసే తింటాం, హెల్త్ కు మంచిదని ఖరీదు ఎక్కువైనా ఇదే వాడుతాం" అంటూ గొప్పగా అల్లుడికి చెప్పుకోవటం నేను చెవులారా విన్నాను! ఈ మధ్యనే జరిగిన తన కూతురి పెళ్ళికి ప్రత్యేకంగా "బెల్లంతో బూంది లడ్లు, పోట్టుపప్పుతో సున్నిండలు చేయించా" మని మా రెండో బావగారు బాకా వూది మరీ చెప్పుకున్నారు! ఇంక మా వదిన సంగతి చెప్పక్కరలేదు. అనారోగ్యంతో అవస్థలు పడే ఆవిడ "భూమి గుండ్రముగా వుండును" అని బొప్పాయి కాయ - బొప్పాయి పండు ఎన్ని రకాలుగా వాడచ్చో ఆరోగ్యానికే కాదు అందానికి కూడా ఎంత బాగా వుపయోగ పడుతుందో అడిగిన వారికి అడగని వారికీ కూడా చెప్పేస్తూ వుంటుంది!

మీరు మాత్రం తక్కువా? మనం మొదటిసారి ఇండియా వెళ్ళినప్పుడు "అమెరికా నుంచి వచ్చిన అల్లుడికి బొబ్బట్లు-పులిహార ఏమిటి? బాదుషాలు-పలావ్ లు చెయ్యాలిగాని" అంటూ అల్లుడి బుద్ధి చూపించుకున్నారు!

వెనకటి వాళ్ళు దంపుడు బియ్యం వాడేవారని, జొన్న అన్నం తినేవారని, పొట్లకాయలు, సొరకాయలు తినేవారని, ఉలవ చార్లు తాగేవారని ఫలహారం అంటే వాళ్ళకు తెలిసివి కుడుములు, చెక్కలు, వుప్పుడు పిండులు అని చెప్పి నవ్వుకుంటాం! కానీ "చదువుకున్న వాడికన్నా చాకలాడు మేలని" శరీరానికి ఎటు

వంటి ఆహారం ఇవ్వాలో, పౌష్టిక ఆహారం ఏదో, బాలెన్సుడ్ డైట్ అంటే ఏమిటో వాళ్ళకు తెలిసినట్టు మనకు తెలీదు. దీనికోసం వాళ్ళు మనలాగా బుర్రలు బద్దలు కొట్టుకోలేదు. వేలకువేలు డబ్బులు తగలెయ్యలేదు. మనం మన పిల్లలతో ఎప్పుడయినా “వద్దు, అది ప్రమాదం“ అనగానే వాళ్ళు తెలివిగా “నువ్వు చెయ్యి కాలుతుంది అంటే సరిపోతుందా నేనుగా అనుభవం పొందినప్పుడు కదా నాకు తెలిసేది“ అంటూ వాదిస్తారు. ఆ తర్వాత కిందపడి మొహం బద్దలు కొట్టుకున్న తర్వాత “ఎస్ యు ఆర్ రైట్“ అనో, “నొ ఐ నో వాట్ యు మెంట్“ అనో అనేసి వాళ్ళను వాళ్ళు సమర్ధించుకొంటారు! మనమూ అంతే .

హెల్తీ ఫుడ్ తినటం అనేది జీవితాంతం పాటించవలసిన సూత్రం అని ఆనాటివాళ్లకు తెలుసు. కానీ చదువుకున్న మనమే దాన్ని పాటించక పోవటమో లేక అప్పుడప్పుడూ అవసరానికి పాటించటమో చేస్తూ వుంటాం. శరీరం బరువు ఎక్కువైతే మన జీవితమే బరువై పోతుంది. ఈ బరువుతగ్గాలని ప్రయత్నం చేసే వాళ్ళు మనసు దానిమీద పెట్టటం పోయి అవతలి వాళ్ళు మనల్ని గుర్తిస్తున్నారా లేదా అని మహా తాపత్రయ పడిపోతుంటారు. రోజు ఎలావున్నా, ఇంట్లో వాళ్ళకు ఎలా కనిపిస్తున్నా ఏ పార్టీ యో, పెళ్ళో అనగానే వెంటనే సన్నగా కనపడాలని నానా పాట్లు పడుతుంటారు! అమెరికాలో అన్నీ దొరుకుతాయని ఆరోజుల్లో ఆత్రంగా వచ్చాం! పోకేస్ లో అమర్చినట్లు ఇక్కడ షాపుల్లో అందంగా అమర్చిన ఫుడ్ చూసి పొంగిపోయాం. ఈదేశం లో వుంటున్న మనం ఇంగ్లీషు భాష తో పాటు ఇక్కడి ఇంగ్లీషు అలవాట్లు కూడ వంట పట్టించుకున్నాం. మనకు తెలియకుండానే రెడీ మేడ్ ఫుడ్డులకు, ఫాస్ట్ ఫుడ్డులకు, హై కాలరీ ఫుడ్డులకు, ఆర్టిఫిషియల్ ఫుడ్డులకు అలవాటు పడిపోయాం. కానీ నాకు ఇప్పటికీ అర్ధం కానిది - ఇవన్నీ కనిపెట్టేదీ మనమే, బ్రహ్మాండం అంటూ సంబరపడి పోతు తినేదీ మనమే, తర్వాత వాటిమీద సీరియస్సుగా రీసెర్చ్లు చేసేదీ మనమే, చివరకు “ఛీ ఛీ“ ఇవి మన ఆరోగ్యానికి మంచిది కాదు అని కొట్టిపారేసేది మనమే. అడుసు తొక్కనేల కాలు కడగ నేలా?!

ఈ భూమి మీద మనకు కావలసిన వన్నీ ఆ భగవంతుడు చక్కగా అమర్చి, హాయిగా బతకండీ అని చెప్తున్నా మనం మాత్రం అజ్ఞానం తోను అహంకారంతోను “మా మేనమామ చెవుల్లో వెంట్రుకలు మొలిపించు మిగతాది నేను చూసుకుంటాను“ అన్నట్టు ప్రవర్తిస్తున్నాం. తెలివుంది కదా అని ప్రతి పదార్ధంలో నానా రకాలు కలిపి అది లోపలి వెళ్లి ఏంచేసినా, తర్వాత చూసుకుందాంలే ముందు నాలుకకు రుచిగా వుండాలి అని అనుకుంటున్నాం.

ఏళ్ల తరబడి అడ్డమైన చెత్తా తిని, ఇదిగో ఇలా నెత్తిమీదకు వచ్చాక అప్పుడు గుర్తుకు వస్తాయి హెల్తీ ఫుడ్డులు, పాతకాలం వంటకాలునూ!! ఏమిటీ ఇక నుంచీ నేను ఏది పెడితే అదే ఇష్టంగా తింటారా?


**Simhadri M Gupta MD**

**Board Certified in Neurology since 1998**

**Trained at Mt Sinai Hospital, NY city**
**Subspecialty Neuromuscular disease**

Office Locations

2 Lincoln Highway, Suite 302
Edison, NJ 08820

81 Veronica Avenue, suite 201
Somerset, NJ

Telephone: 732-548-1770; 732-548-1778 Fax 732 548-1772

Languages: English, Telugu, Gujarati, Hindi, Kannada and other translations

# మార్పు కావాలా?

డాక్టరు గవరసాన సత్యనారాయణ

కష్టము నుండి సుఖానికి

దుఃఖము నుండి ఆనందానికి

దరిద్రము నుండి భాగ్యానికి

జబ్బు నుండి ఆరోగ్య స్థితికి

మారాలని మానవులంతా ప్రయత్నిస్తున్నారు. ఆరోగ్యం బాగుగా లేకపోయినా, పిల్లలకు జబ్బు చేసినా, "ఓయి భగవంతుడా! కష్టాలనుండి గట్టు ఎక్కించు, నాతలను మొక్కుగా ఇస్తాను" అని కష్టాలలో ఉన్నవాడు, భగవంతుని ప్రార్థిస్తాడు. "సుఖానికి" దారి తీసే మార్గాలకోసం అన్వేషిస్తాడు. కష్టాలలో ఉన్న ప్రజలు, ఏదేశానికి చెందిన వారైనా, తమ స్థితిలో మార్పురావాలని కోరుకోవటం సహజమే. కష్టాలలో లేకపోయినా, మార్పు కావాలని కోరుకునే స్త్రీలు, యుక్త వయస్సులో ఉన్న ఆడపిల్లలు అమెరికాలో ఉన్నారు. అందంగా కనిపించాలని కోరుకుంటున్నారు. అందం ఎవరికైనా ఎలా వస్తుంది? టెలివిజన్ లో బ్యూటి ప్రోడక్ట్సు- అందాలను పెంచి పోషించే వస్తువులను- కొనమని ప్రభోధము చేసే 'ఎడ్ వెర్ టైస్ మెంట్స్" ను అమెరికాలో చూస్తున్నారు. పత్రికలలో, మంత్లీ మేగజిన్స్ లో ఫోటోలను చూసి, అలా అందంగా ఉండాలని స్త్రీలు అందరూ కోరుకుంటున్నారు. "పుట్టినప్పటి నుండి పోయేవరకు " (క్రెడిల్ టు గ్రేవు) అందాలను పెంచి పోషించే ఔషధాలను, పేస్ క్రీమ్ లను వాడాలని స్త్రీలు, ప్రతి సంవత్సరం కొన్ని కోట్లడాలర్స్ ను ఖర్చు పెడుతున్నారు. ఇది అంతా "బ్యూటి ఎట్ ఎనీ కాస్ట్" అనే వ్యాసములో యంగ్ విమెన్స్ క్రిస్టియన్ అసోసియేషన్ వారు ప్రకటించారు. బ్యూటీ ప్రొడక్ట్స్ వాడితే లేని అందం వస్తుందా?

**<u>బాహ్య దృష్టికి కనిపించే మార్పు</u>:** ముఖకళవళికలలో, శరీర సౌష్టవంలో అందంగా కనపడాలని స్త్రీలు కోరుకోవటం సబబే. కండరాలను పెంచి, వస్తాదులా కనపడాలని కోరుకునే మగవారు ఉన్నారు. బ్యూటి ప్రొడక్ట్స్ ఆడవారికి ఎలా సహకరిస్తున్నాయో, అలాగే "జిం" లు అనే వ్యాయామశాలలు పురుషులకు ఉపయోగపడుతున్నాయి. ఎన్నిరకాల క్రీములు వాడినా, బోటాక్సు ఇంజెక్షన్లు చేయించుకున్నా, ముఖవర్చస్సు పెరగాలని ప్లాస్టిక్ సర్జేరీలు చేయించుకున్నా, కోపం వచ్చినపుడు కనిపించే ముఖం, దుఖములో ఉన్నపుడు కనిపించే ముఖం, అందముగా ఉండవు. అంతర్గతంగా మార్పు వచ్చినపుడే ముఖంలో మార్పు కనపడుతుంది. అందువల్లనే "పేస్ ఈస్ ది ఇండెక్సు అఫ్ ది మైండ్" అన్నారు. గోళ్ళకు అందమైన రంగు, జుట్టుకు రంగు వేయించుకుంటే వ్యక్తిత్వములో మార్పు వస్తుందని అమెరికాలో భామలు నమ్ముతున్నారు. మనస్సులో ఉన్నదే ముఖములో కనిపిస్తుంది కదా?

**<u>అంతర్లీనమైన మార్పు</u>:** పరుగులు పెడుతున్న వాతావరణంలో మనం బ్రదుకుతున్నాము. ఉదయమే లేచి, ఆదర బాదరాగా తయారయ్యి, ఆఫీసుకి పోతున్నాము. నిన్న చెయ్యాల్సిన పనులు అలాగే ఉన్నా, ఈరోజు కొత్త పనులతో పాటు, రేపటి కార్యక్రమాలు కలసి ఆందోళను కలుగచేస్తున్నాయి. ఈ పనివత్తిడిని వైద్యులు "Stress" అనే పేరుతో పిలుస్తున్నారు. పనివత్తిడి పెరిగిపోతే, అది తగ్గించాలనే ప్రయత్నంలో, సిగరెట్లు కాల్చేవారు, సారా తాగేవారు, మత్తుమందులను వాడేవారు పెరిగి పోతున్నారు. అయినా పనివత్తిడి తగ్గుటలేదు. పనివత్తిడిని తగ్గించుకోవాలంటే "యోగ" చేయాలి అంటున్నారు కొంతమంది డాక్టర్లు. "యోగ ఫర్ స్ట్రెస్స్ రిలీఫ్ (2006)" అనే డివిడీని బార్బర బెనఫ్ గారు తయారుచేసి అమెరికాలో విడుదల చేసారు. యోగాపై 1055 రకాల వీడియోలు అమెరికాలో లభిస్తున్నాయి. పనివత్తిడి నుండి ఎలా బయట పడాలా అనే వారికి ఈ వీడియోలు ఉపయోగ పడుతున్నాయి. యోగాకు మంచి మార్కెట్ ఉందని అమెరికా పెట్టుబడిదారులకు అర్థమైంది. "యోగ"ను మేమే కనిపెట్టాము అన్నట్లు అమెరికా వారు రకరకాల "యోగ" ప్రోడక్ట్స్ ను అమెరికన్ విపణవీధిలో అమ్ముతున్నారు. మహానుభావుడు పతంజలి గారు రాసిన సూత్రాలను ఆధారంగా, కొన్ని వేల సంవత్సరాల నుండి భారతదేశంలో "యోగ విద్యను" ను నేర్పుతున్నారు. యోగ ఆసనములు వేస్తే శారీక, మానసిక, ఆధ్యాత్మిక రంగాలలో మార్పు వస్తుంది. నిశ్చలమైన మనస్సు ఉన్నపుడే ముఖంలో కాంతి కనపడుతుంది.

# BALACHANDAR JAYARAMAN

**CERTIFIED PUBLIC ACCOUNTANT**
**BUSINESS CONSULTANT**
**282 SAVOY AVENUE**
**EDISON, NJ 08820**

**Email: balajayaraman@msn.com**
**732-539-0924 (tel)**
**732-382-3151 (fax)**

**Member: AICPA**
**Member: NJSCPA**

**Licensed as CPA in NJ & IL**



**Free Initial Consultation** **Low Cost / High Quality Service**

**Prompt & Individual Attention by a CPA**

**On-Time Performance** **High Customer Satisfaction**

- Tax Planning and Preparation
- Accounting and Auditing Services
- New Business Setup
- Financial Statements: Compilations, Reviews & Audits
- Sales Tax and Payroll Tax Returns
- Financial and Compliance Services for Government Programs
- For Corporations, Partnerships, Individuals, LLC/ LLP & Non-Profits

CALL ME AT 732-539-0924

**ఎప్పుడు మారాలి?:** మానవుడు ఏ వయస్సులో నైనా మారవచ్చును. రామాయణ సృష్టి కర్త అయిన వాల్మీకి 'ఒక వేటగాడు క్రౌంచ పక్షుల ద్వయంలో మగదానిని చంపటం చూసి' జాలిపడి, కవిగా మారాడు. ఆది శంకరుడు అతి చిన్న వయస్సులోనే సన్యాసము స్వీకరించాడు. చిన్న వయస్సులో సన్యాస ఆశ్రమాన్ని స్వీకరించిన మరో మహానుభావుడు స్వామి వివేకానంద. వయస్సుతో నిమిత్తము లేదు. ఎప్పుడైనా మారవచ్చును.

**మార్పుకు సాధనాలు:** మనస్సును నిశ్చలంగా ఉంచాలి అంటే "తపస్సు" లేదా "మెడిటేషను" చెయ్యాలి. మనసును అదుపులో పెట్టాలంటే పంచేంద్రియాలను అదుపులో పెట్టాలి. పంచేంద్రియాలు ఉన్న భౌతిక కాయమే "నేను" అని భ్రమ పడకూడదు. పంచేంద్రియాల ద్వారా సేకరించిన సమాచారం మనస్సుకి చేరుకుంటుంది. పంచేంద్రియాలకు, మనస్సుకి మించినది ఆత్మ. శ్రీ మధ్వాచార్యగారు ఆత్మ, పరమాత్మఅని రెండు రకాలుగా (ద్వైత) పేర్కొన్నారు. ఆత్మ, పరమాత్మ వేరుకాదు, రెండు ఒకటే (అద్వైత) అని శంకరాచార్యులు వారు అన్నారు. బ్రహ్మ ఒక్కడే అన్న విశిష్టాద్వైత మతాన్ని శ్రీ రామానుజాచార్యులు వారు ప్రచారం చేసారు. మార్పు కావాలి అని కోరుకునే హిందువులు, పురుషార్థాలలో కడపటిది మోక్షము కాబట్టి, మోక్షము కోసం "తపస్సు" (Meditation ) చేసి, మార్పును సాధిస్తారు. మార్పుకు చాల మార్గాలు ఉన్నాయి. గౌతమ బుద్ధుడు ధ్యానం చేసి జ్ఞానమును సంపాదించాడు. గౌతమ బుద్ధుడు చేపట్టిన ధ్యానమార్గమే "విపాస్సన మెడిటేషను". ఈ పద్ధతిని ప్రపంచవ్యాప్తముగా నేర్పుతున్నారు. వయస్సుతో నిమిత్తము లేకుండా ఎప్పుడైనా మారవచ్చును. హైదరాబాద్ లో, భీమవరంలో (కుముదవల్లి గ్రామంలో) విపాస్సన శిబిరాలు ఉన్నాయి. ఉచితంగా ధ్యానవిద్యను నేర్పే సంస్థ www.dhamma.org ఇదే. మేసచుసేట్స్ (అమెరికా) రాష్ట్రములో షెల్బురన్ అనే నగరములో ఉన్న విపాస్సన కేంద్రములో ఈధ్యాన మార్గాన్ని మేము నేర్చుకున్నాము. "ఆర్ట్ ఆఫ్ లివింగ్" సంస్థ ద్వారా శ్రీ శ్రీ రవిశంకర్ గారు సహజధ్యాన పద్ధతిని, సుదర్శనక్రియను నేర్పుతున్నారు. ఈ కోర్సులు చేయాలి అంటే ఫీజు కట్టాలి. వెయ్యి రూపాయిల నుండి 2250 రూపాయిల ఫీజు ఉంటుంది. అమెరికాలో అయితే వేల డాలర్స్ లో ఫీజు చెల్లించాలి. ప్రతి నగరంలో, ప్రతి ఆశ్రమంలో యోగ విద్యను నేర్పు తున్నారు. శ్రీ బాబా రాందేవ్ గారు దేశ సంచారము చేసి యోగ విద్యను పలువురికి నేర్పారు. ఉత్తరఖండ్ లో ఉన్న హరిద్వార్ నగరంలో "పతంజలి యోగ పీఠము" ను స్థాపించి యోగ విద్యతో పాటు, యోగాపై పరిశోధనను చేపట్టారు.

**మనం కోరుకునే మార్పు:** మార్పు సహజము. ఏదీ స్థిరం కాదు. అంతా అనిత్యే. ఇదే బుద్ధుడు చెప్పిన విపాస్సన ధ్యాన మార్గంలో ముఖ్యాంశము "జరుగుతున్న మార్పును గమనించాలి. ఆ మార్పుకు తగిన రీతిలో స్పందించకూడదు. అంతా అనిత్యం అని గుర్తించాలి." నేటి మహాపురుషులలో ఒకరైన శ్రీశ్రీ రవిశంకర్ గారు చెప్పినదేమిటంటే "స్ట్రెస్ లేని మనస్సు, హింసలేని సంఘము ఉన్నపుడే మనకు ప్రంచ శాంతి లభిస్తుంది" అని. ఇలా మార్పు రావాలని "ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్" బెంగళూరులో ఏర్పాటు చేసారు. ప్రపంచవ్యాప్తంగా యోగ కోర్సులను నడుపుతున్నారు.

**ఆలోచనలో మార్పు:** దుఃఖము పోయి ఆనందముగా ఉండాలి లేక కష్టము పోయి సుఖము కావాలి అనుకొన్నా మన ఆలోచనలో మార్పు రావాలి. దరిద్రము నుండి విముక్తి చెంది, సౌభాగ్యవంతులు కావాలి అనుకుంటే, ఇదీ సాధ్యమే. నెపోలియన్ హిల్ గారు రాసిన "థింక్ అండ్ గ్రో రిచ్" పుస్తకంలో ఎలా భాగ్యవంతులుగా మార్పు చెందవచ్చో తెలియచేసారు. జబ్బు నుండి ఆరోగ్య స్థితికి చేరుకోవాలంటే వైద్యుల సహకారం తీసుకోవాలి. ధ్యాన మార్గమే మనస్సు మార్పుకు శరణ్యము.

**మార్పు:** మార్పు సహజం. మానవునిలో వచ్చే మార్పు వల్లన మానవత్వం కోల్పోరాదు. అర్జెంటుగా ఆదాయం పెరగాలని కోరుకోవటములో తప్పులేదు కాని, ఆదాయం పెంపుకోసం వ్యక్తిత్వాన్ని కోల్పోరాదు. ఆవేశాన్ని అదుపులో పెట్టుకోవాలి. అందుకు మనసులో మార్పు రావాలి. ఆదాయం పెరిగితే ఇహంలో సుఖసౌఖ్యాలను పొందవచ్చు. "సెల్ఫ్ ఇంప్రూవ్ మెంట్ కోర్సెస్" వల్లన ఆత్మ విశ్వాసము పెరగవచ్చు. మోక్షసాధనకు ఆత్మవికాసం కావాలి. మనసులో మార్పుకు సాధనం యోగ విద్యయే శరణ్యం.

THIS PAGE IS SPONSORED BY VENKAIAH DAMA

VENKAIAH DAMA MS PE. CLU. ChFC

143-02 45· AVE. FLUSHING, NY 11355
PHONE: (718) 886 4077 FAX: (718) 886 7007
PHONE®: (718) 762 7173 E-mail: venkaiah.dama@nmfn.com

(In Financial Services since 1976)



TAX SAVINGS and/or DEFERRALS

JOINT COMPLIFE INSURANCES
529 COLLEGE SAVINGS PLAN
FIXED & VARIABLE ANNUITIES
IRAS: REGULAR, ROTH, SEP, SIMPLE & NON-QUALIFIED
KEOGH & CORPORATE PENSION PLANS
REQUIRED MINIMUM DISTRIBUTIONS
FOUR WAYS TO REDUCE CAPTIAL GAIN TAXES

# అంతా అయోమయం

**కొమరవోలు సరోజ**

నాపేరు సమిక్, మా అమ్మ నఫీస్, నాన్న కిషన్, చెల్లెలు దియ. మేము టొరంటోలో వుంటాం. మా నాన్నమ్మ పేరు సరోజ, అడపా దడపా చిన్నా చితక, కథలు వ్రాస్తుంటుంది. మా తాత పేరు తాతే నండి. అదేం చోద్యమో గాని మా అమ్మ కూడా తాతా అంటుంది. అందుకే నాకనిపిస్తుంది బహుశా అయన పేరే తాత అని. అయితే మరి మా నాన్నమ్మ ఏమండి, ఏమండి అని గాట్టిగా అరుస్తుంటుంది కిచెన్ లోనుండి, తాత బేస్మెంట్లో కంప్యూటర్ ప్రపంచంలోనే వుంటారెక్కువ సమయం. బోస్ అంకుల్ వాళ్ళేమో "రావు గారూ, రావు గారూ" అని పిలుస్తారు. అయినా ఇదేం గోల బాబు! ఇంచక్కా అందరు తాతా అంటే ఈజీ కదా? నేనేమో గ్రాండ్మాని అమ్మా, నాన్నమ్మ అని పిలిచే వాడిని, కొద్దిరోజులయాక నానమ్మ అని, ఇప్పుడది కూడా కట్ షార్ట్ చేసి సింపుల్ గా "అమ్మా" అంటున్నాను. అమ్మా, తాతా అని పిలుస్తుంటే నా ప్రాణానికి మహా తేలిగ్గా వుంది. అయినా ఇదేం చోద్యమో గాని, ఓచెంప నన్నేమో గుంటడని, బుజ్జి ముండని, బుడ్డిగాడని, పేర్లు పెట్టి, మళ్లీనేమో నాదగ్గర మాటలు నేర్చు కుంటున్నారంటే నాకు నవ్వొ స్తోంది. కాస్త గర్వంగా కూడా ఉంటోంది. ఇకపొతే నాన్నమ్మ తెలుగు భాష , మా నాని (అమ్మమ్మ) కచ్చి భాష , మాస, మాసి ఉర్దూ, అమ్మ, నాన్నా ఇంగ్లీష్ నాకంతా గందర గోళం. నానమ్మేమో ఇంటికి ఎప్పుడు ఎవరొచ్చినా, వాళ్ళు వెళ్ళేటప్పుడు బట్టు (బొట్టు) పెట్టి, ఫ్రూట్స్ ఇస్తుంటుంది, మా అమ్మేమో నో మెనీ ఫ్రూట్స్ పై గివింగ్ అవే అని ఒకటే నస. ఇప్పుడా నస లేదు! మేము వేరే ఇల్లు కొనుక్కుని వెళ్లిపోయంగా! మా ఇంటికీ నానమ్మ ఇంటికీ మధ్య ఒక్కటంటే ఒక్కటే ఇల్లడ్డం. నానమ్మ తన చేతి బంగారు గాజులు నాకు ఆడు కుందుకు ఇచ్చేది. ఇప్పుడు దియకి స్తోంది. నాకేమో ఒరే బుడ్డిగా నీ పెళ్ళయ్యాక నీ వైఫ్ కిస్తానీ గాజులు అని చెప్పేది. మరి దియకి పెళ్ళయితే దాని హస్బెండ్ కిస్తుందా! మగవాళ్ళు గాజులేసుకో కూడదాతగా మరి? ఆ గాజులు మార్చ కూడదట. ఇంతా చూస్తే, నాలుగు గాజులు! నానమ్మకు ఏడుగురు గ్రాండ్ చిల్డ్రెన్, అందులో ముగ్గురు ఆడపిల్లలు. సోనియా అక్క, కరీనా అక్క ఇంకా నా చెల్లి దియ. దియని నానమ్మ ఎత్తుకుంటే ...నాకిష్టంవుండదు.

పుట్ హర్ డౌన్, పుట్ హర్ ఆన్ ది ఫ్లోర్, అని బిగ్గరగా కేకలు పెడతాను. లాభంలేదు నామాటే వినిపించుకుస్తేగా! "అంతా, డస్ట్ లో పోసిన రోజ్ వాటర్." అంతటితో ఆపితే నయమే, వటపత్ర సాయికి అంటూ మొదలెడుతుంది. నాకైతే తిక్క రేగుతుంది. రేగదా మరి!

ఆడా, మగా అందరికీ ఒకటే పాటా! అదేమిటైన, నాకేం నచ్చడం లేదు. అందుకే .....స్టాప్......స్టాప్ అని మొత్తుకుంటాను, ఉహు... వినిపించుకుంటేకదా? మరి నాతో ఆడుకో అమ్మా, అంటే నేమో "నేనరవై ఏళ్ల ముసలి దాన్నిరా! నువ్వాడుకో, లేకపోతె మీ హన్సితక్కను పిల్చుకో అంటుంది.

హన్సితక్క నాకు బోలెడు మాంచి ఫ్రెండ్, అయితే మటుకు ఆమాత్రం నానమ్మ నాతో ఆడుకో కూడదా? మళ్లీ వంట చేసేటప్పుడు తను ముసలి అనదు. అంటే ఆడటం రాదుకాబోలు, లేకపోతె ఇంట్రెస్ట్ లేదో కాని నేను నేర్పుతానన్న నేర్చుకోదు. ఇదేం లేడీరా బాబూ! అనిపిస్తుంది, చూడబోతే నేర్చుకోవటం కూడా రానట్లుందే! అని కామ్ప్రొ మైస్ అవుతున్నా. ఇదో రకం వింతమనిషి. మళ్లీనేమో నేను వద్దంటున్నా, వినకుండా నన్నెత్తుకుని గాట్టిగ కావలించుకోవటం, పుసికి పుసికి ఒకటే ముద్దులు పెట్టడం, చక్కలి గింతలు నవ్వి, నవ్వి నాకేమో పొట్ట నొప్పి. ఆముద్దుల కెరటాల ధాటికి ఎట్లాగో ఓర్చుకుని, టిషుయు తీసుకుని తుడుచుకో లేక సతమతమై పోతున్నానంటే నమ్మి తీరాలి మీరు.

“మీరందరూ మా ఇంటికి టొరంటో తప్పకుండ రండి. మా నానమ్మేమో దోసెలు, ఇడ్లి, ఉప్మా చేస్తుంది. మా అమ్మేమో పావ్ భాజీ, వెజ్జీ బిరియాని, థాయి కర్రీ చేస్తుంది. మా ఉదయశ్రీ అత్త అంటే హన్సితక్క వాళ్ళ మాం పెసరట్టు, ఉప్మా, పులిహోర చేస్తుంది. మా నాన్నమ్మకు ఇంటికి ఎవరైనా వస్తే చాలు "అదొక పెద్ద పండుగే." మా దియ తో నాతో హన్సితక్కతోను ఇంచక్కా ఆడుకోవచ్చు. సుమ్మెర్ వెకేషన్ కదూ! రండి. ఎంజాయ్ చేద్దాం. ఉండనా మరి” ... మీ సమిక్.

నేనేనండి "సమిక్" ని. నిన్న చె ప్పాను కదా, అంతా అయోమయం అని. మీకు చెప్పాక గుర్తోచ్చాయండి. ఇంకా బోల్డు అయోమయపు సంగతులు. ప్రొద్దున్నే మా అమ్మేమో కోడి గుడ్డు ఉడక పెట్టి అది తినిపిస్తుంది. నాకు ఆకలైనా, లేకపోయినా, నాన్నమ్మేమో ఇడ్లీ, ఇడ్లీ అంటూ దానిమీద తెల్లటి సాసు అదేలెండి "నెయ్యి" వేసి నానోట్లో బలవంతంగా కుక్కుతుంది. శనివారం ప్రొద్దున మా అమ్మ ఎగ్ ఆమ్లెట్ చేస్తుంది. నానమ్మ వచ్చి హుహు అంటూ ముక్కు మూసుకుంటుంది. కిచిడి పెడితే గార్లిక్ వాసన అంటుంది. గార్లిక్ ఇస్ గుడ్ ఫర్ యు అని అమ్మంటే ఐ నో అంటుంది. కానీ తినదు. ( తరువాయి 34 పేజీ లో)

ARE YOU OR YOUR FAMILY MEMBERS SUFFERING FROM SEIZURES OR FITS?
HAVE YOU BEEN DIAGNOSED WITH EPILEPSY?
I CAN HELP.

**GAUTAMI K. RAO, MD**

**MEDICAL DIRECTOR, COMPREHENSIVE EPILEPSY UNIT**
**ASSISTANT PROFESSOR OF EPILEPSY**
**BOARD CERTIFIED NEUROLOGY**
**JFK NEUROSCIENCES INSTITUTE**
**EDISON, NJ 08818**
**732-321-7010**

**APPOINTMENTS AVAILABLE IMMEDIATELY. CALL TODAY!**

We offer comprehensive epilepsy evaluations, at our LEVEL 4 epilepsy center, including state of the art neuroimaging, neuropsychological evaluations and epilepsy surgery.

HELP US TO HELP YOU CHANGE YOUR LIFE FOR THE BETTER
**LANGUAGES: TELEGU, HINDI, FRENCH, ENGLISH**

# Livingston Pediatrics

*You are our top priority!*

American Academy of Pediatrics

About Us . . . We handle the health care needs of infants, children and adolescents. Prenatal counseling is also available.

We will do our best to see that your child's health needs are served appropriately and quickly. Our practice has an experienced staff available to answer your questions.

Full modern office with electronic medical records.



**Dr. Ramalakshmi Yeramilli, MD**
Member of the AAP,
Board Certified in Pediatrics
Robert Wood Johnson University Hospital
St. Peters University Hospital, New Brunswick

www.livingstonpediatrics.com

**New Patients Welcome!**

We handle the health care needs of infants, children and adolescents.

**732-246-7171**
345 Livingston Ave.
New Brunswick, NJ 08901
Fax: 732-246-8974
Habla español, Hindi, Telugu

Office hours:
Monday - Saturday
Evening appts. available
By appointment only

Accepting Most Insurances


## రీ యూనియన్

**డా . వైదేహిశశిధర్**

అప్రయత్నంగా నో అతి ప్రయత్నం మీదో
మళ్ళీ మనం కలుసుకుంటాం.
ఏటి మీదకు జారిన
ఎర్రగన్నేరు పువ్వుల్లాంటి
అందమైన ఆ రోజుల్ని
మళ్ళీ వడిసి పట్టుకోవాలని
కాలపు వడ్డు మీంచి
జ్ఞాపకాల వలలని వృధాగా విసురుతాం
జీవన ప్రవాహంలో కొట్టుకుపోయిన
స్నేహపు ఆనవాళ్ళు
కమిలిన పూరేకులై
మన దోసిళ్లలో అక్కడక్కడ
నీరసంగా మెరుస్తాయి .
ఇన్నేళ్ళ తర్వాత ఏనాడో
సగం గుచ్చి వదిలేసిన
ముత్యాల దండల్ని తిరిగి కూర్చటానికి
మనిద్దరం ప్రయాస పడతాం
అతకని అల్లికలు వెలిసిన వర్ణాల తో
మన పెదవులపై పదాలు
వెలాతెలాపోతాయి
ఆనాడు అర్ధంతరంగా ఆపేసిన గీతాలన్నీ
ఇన్నాళ్ళ తర్వాత
ఆలపించటానికి
మళ్ళీ ఉత్సాహంగా గొంతులు సవరిస్తాం
అద్భుతమైన రాగాల బదులు
అపశ్రుతుల కీచురాళ్ళు
మనల్ని అప్రతిభులని చేస్తాయి
ఒకప్పుడు ఆశలు,ఆశయాలు,
కలలు,కన్నీళ్లు పంచుకుని
గాఢంగా పెనవేసుకున్న
మన స్నేహలత ఇప్పుడు
గుర్తుపట్టలేని రెండు గుబురు పొదల
మధ్య
వడలి వ్రేలాడు తుంది
దాటలేని అగడ్తలా
మన మధ్య విస్తరించిన కాలం
మన ప్రపంచాల్ని చెరో కొసనా
నిర్దాక్షిణ్యంగా విసిరేస్తుంది.
ఇప్పటి మనలో
అప్పటి మన ఛాయల్ని
పరస్పరం వెతుక్కుంటూ
తెలియని అసంతృప్తిని
అశాంతిగా మోసుకుని
మనిద్దరం మౌనంగా సెలవు
తీసుకుంటాం.




**Asalatha "Asha" Vikuntam**

Realtor Associate



**Community Expert**

**2005 Member of Mercer County Board of Realtors**

**Cranbury Resident since 1999**

**Marketing Specialist**

**Abrams, Hutchinson & Associates**

**10 Schalks Crossing Road**
**Plainsboro, NJ 08536**
**609-750-7300**
**Cell Phone 732-470-4717**

(31 పేజి తరువాత)

అంతటితో ఆగితే నయమే. అటు ఇటు చూసి మా అమ్మ కొంచం బిజీగా వుంటే గార్బేజ్ పంట పండినట్లే. ఒకరోజు నేను నానమ్మకు చెప్పాను. మై డాడ్ డసంట్ లైక్ యువర్ ఫుడ్. హి త్రోస్ ఇట్ ఇన్ గార్బేజ్. హి లైకెస్ ఓన్లీ మై మామ్స్ కుకింగ్ అని.

ఎందుకో మరి నానమ్మ బాగా ఏడ్చింది. అంతకు ముందొక రోజు నానమ్మ ఇచ్చిన ఫుడ్ మా మాసీకి నచ్చదని చెపితే గలగలా నవ్వింది. ఏమిటో యీ రకరకాల వంటలు, మాఅమ్మ నానమ్మ వండినవి డ్రైగా ఉన్నాయంటుంది.

మాయింట్లో ఎక్కడా దేవుడి ఫొటోలే వుండవు. నానమ్మ, తాత ఇంట్లో ఎటు చూసినా దేవుళ్ళే. మరి దణ్ణం పెట్టరా దొంగముండ అంటుంది. ఇదేం పిలుపూ! నాకింత చక్కటిపేరుండగా! ఏదోలే ముసలావిడ అని సరిపెట్టుకున్నా.

అన్నట్టు, నిన్న ఏమయిందంటే నానమ్మ మా ఇంటికొచ్చింది. నేను మా అమ్మ తో చెప్పాను. మాం "వి విల్ బై హుజ్ హుజ్ హౌస్ ప్లీజ్. వుయ్ కాన్ హేవ్ ఎలివేటర్, దెన్ అమ్మ డసంట్ హేవ్ తు గో అప్ అండ్ డౌన్" అని. నా మాటలకూ నానమ్మ ఎంత సంతోషిన్చిందో చెపితే ఎవ్వరూ నమ్మరు. నేను బిగ్బాయ్ నయాక పెద్ద డాక్టర్ అయి, నానమ్మ కు పెద్ద ఇల్లు, ఎలివేటర్ అన్ని ఉండేలా చూడాలి. నానమ్మ వ్రాసే కథ లన్ని చాలా బుక్స్ పబ్లిష్ చేయించాలి. ప్రతి ఏడు నానమ్మని ఇండియా పంపించాలి, మరి మీరు కూడా నేను తొందరగా బిగ్ బాయ్ ని కావాలని బ్లెస్ చేస్తారుకద! నాకు ఇప్పుడు ఓన్లీ నాలుగేళ్ళు ...


# RDS Service Center

**1189 Englishtown Rd, Old Bridge, NJ 08857.**

Complete car care or repair, Foreign and domestic cars.

www.Andhragarage.com, PH: (732) 723-0095



**Summer car care $49.95***

Lube oil; filter change, top off fluids
Inspect hoses and belts.
Inspect battery
Tire rotation, check tread depth,
Tire pressure, Check brakes.



**Oil Change with Filter**
Includes up to 5 quarts of oil.
Free 14 point safety check.
**ONLY $19.95**

**Brake Special**

2 Wheel front or rear brakes
Only $129.95*

***Most 2 wheel drive cars, 4 Wheel and hub type rotors, Ceramic pads, Resurface rotors extra.**

# ప్రవాసాంధ్ర స్త్రీలసాహిత్యము- స్త్రీల రచనలు

(రచయిత్రుల గోష్టి, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్లు, జనవరి 27-29, 2012)

- **శ్యామల కల్లూరి**

(గత సంచిక తరువాయి)

అరవింద అసలు పేరు ఎ.ఎస్ మణి. రచనలో ఎక్కడా రాష్ట్రాంతరంనుంచి రాస్తున్న సూచనలులేవు. మొదటిపేజీలో రచయిత్రి ప్రచురణస్థలం ఝార్ఖండ్ అని వుండడం తప్ప. అక్కడే ఒక మొబైల్ నంబరు కూడా వుంది. మొబైల్ యుగానికి జేజేలు చెపుతూ ఫోన్ చేస్తే దాదాపు 1954 రచనలు చేస్తున్నట్టు చెప్పారు. అరవిందకథలు అని రెండు సంపుటాలు తీసుకువచ్చిన ఈ రచయిత్రి అవతలిగట్టు, జలసూర్య, నీరజపెళ్ళి, ప్రేమమంత్రం, పగిలినప్రతిమ అనే నవలలుకూడారాశారు. దాదాపు ప్రతి కథలోను నాటి సమాజంలో స్త్రీ పురుషులమధ్య వున్న ఆర్థిక, సామాజిక అంతరాల గురించిన ఆలోచన ఆవేదన స్పష్టంగా కనిపిస్తాయి. '*ఎదురుచూసినది*' అనేకథలో తనతో సమానంగా చదువుకున్న స్నేహితురాలి అన్నయ్య స్నేహితుడైన శంకర్ అనే యువకుడి మనస్థత్వాన్ని అర్థం చేసుకుని తనకి అడుగడుగున అండగా నిలిచి నైతికబలాన్నిచ్చిన మామయ్యని వివాహం చేసుకున్నచదువుకున్న రాజేశ్వరి, '*అల్లుడి మంచితనం*' లో భర్త లోని సంకుచితత్వాన్ని అధిపత్య భావాన్ని భరించలేక తల్లిదండ్రుల పంచనచేరి న్యూనతా భావనికి లోనవుతున్నా భర్త దగ్గరికి వెళ్ళడానికి నిరాకరించి అతనిలో మార్పుకోసం ఎదురుచూచిన లలిత, '*బావ వస్తాడు*' అనే కథలో తను పెళ్ళిచేసుకుందామనకున్న బావ మురళిని పెద్దయ్యాక చూసి తన స్వభావానికి అతని వ్యక్తిత్వానికి పొందికకుదరదని గ్రహించుకుని అతనిని చెల్లెలికిచ్చి వివాహంచేయించి తను అవివాహితగా మిగిలిపోవడానికి నిశ్చయంచేసుకున్న నళిని, తన తండ్రి ఆస్థికి ఆశించి భార్యని రంపపుకోత కోసిన భర్త అత్తగార్లకి అదే తండ్రి ఆస్థి ఇచ్చేసి వెళ్ళిపోతే మనస్సులు మార్చుకు మనుష్యులవటంచూసి విరక్తితో భర్తని తృణీకరించిన '*చేతులుకాలాయి*' నాయిక శాంత ఇలాంటి ఎందరో స్త్రీలు తమ భావపరిక్వతతో అప్పటి కాలంలో చదువు ఇచ్చిన సంస్కారంతో నిర్ణయాలుతీసుకుంటారు. స్త్రీ వాద దృక్పథంతో రాయకపోయినా స్త్రీ మనస్థత్వవిశ్లేషణ స్పష్టంగా కనిపిస్తుంది. చదివించే కథలు, సామాజిక స్పృహతో రాసిన కథలు అరవిందగారివి

చాగంటి తులసిగారు ఇప్పుడు విజయనగరంలో స్థిరపడినా, రిటైరవకముందు ఒరిస్సా విద్యా శాఖలో హిందీ ఆచార్యపదవిలో పనిచేసారు. ప్రఖ్యాత కథకులు చాసోగారి సుపుత్రి. '*వడదెబ్బ*' అనే వీరి కథలో ఒకతండ్రి రిటైర్ అయి కొడుకు దగ్గరికెళ్ళూతనకె ఇష్టమైన పడక్కుర్చీ తెచ్చుకుంటాడు. ఆకొడుకు తనకి అక్రమ సంపాదనద్వారా వచ్చిన సోఫాసెట్ ఇంట్లో పెట్టుకునే సందడిలో తండ్రి కుర్చీ అటకెక్కించేస్తాడు. ఎండలో తిరిగివచ్చిన తండ్రికి తనకుర్చీ అటకెక్కిందని దుఃఖంతో పాటు తనకొడుకు అక్రమ సంపాదనకి లోబడ్డాడనే దెబ్బకూడా తగిలి గుండెపోటుతో మరణిస్తాడు. అల్లాగే '*తిరోగామి*' అనే మరో చక్కటి కథలో కూతురంటే ప్రేమున్న తండ్రీ కొడుకు గురించి తాపత్రయపడే తల్లీ ఎల్లా తమ తమ బాధ్యతలలో వుంటూ వాళ్ళు సరిఅయినది అనుకున్న బాటలో పూర్తి స్వేచ్ఛతో పిల్లల్ని పెంచుతురో ఒక మగవాడి దృక్పథంతో కథ నడుస్తుంది. కథ చెప్పబడింది తండ్రి మాటలలో. తల్లి ఆలశ్యంగా వచ్చిన కూతురుగురించి బాధపడదుగానీ భక్తిమార్గంలో పడి కొడుకు టైము వ్యర్థం చేసుకుంటున్నాడని బాధపడుతుంది. చివరికి కూతురుకోసం చూసి చూసి విసిగెత్తి తల్లి బాధపడక పోవడాన్నికూడా జీర్ణించుకోలేక తండ్రి బయటకెళ్తాడు. వెనకొచ్చేసరికి అందరూ ఇల్లు చేరి నవ్వుతూ తుళ్ళుతూ కబుర్లు చెప్పుకుంటూ కనిపిస్తారు. కొడుకుమాత్రం దిగులు కోపంతో వుంటాడు తల్లి టైము వేస్ట్ చేసుకోవద్దని. తిరోగమిస్తున్నవి విలువలా, తండ్రి ఆలోచనలా తల్లిదండ్రుల హేతువాదాన్ని వదిలి భక్తిమార్గానికి మళ్ళిన కొడుకా, స్వేచ్ఛగా ఆడామగా స్నేహితులతో పిక్ నిక్ కి వెళ్ళి క్షేమంగా వచ్చి హుషారుగా వున్న కూతురా ఆలోచించవలసింది పాఠకులే! వస్తువులెప్పుడు విలువలికి మారుతున్న సమాజానికి చెందినవై ఆలోచింపచేశేవిగా వుంటాయనిపిస్తుంది వీరి కథలు చదివితే!

అల్లాగే డిల్లీ నగరంనుంచి శ్రీమతి కందుకూరి మహలక్ష్మిగారు, అగర్తాలనుంచి నుంచి ఆర్.వి లక్షిగారు, ఆరోజు ల్లో సిమ్లా నుంచి ద్వివేదుల విశాలాక్షి గారు పేరెన్నికగన్న రచయి త్రులు బొంబాయి నగరాన్నుంచి తురగా జయశ్యామలగారు. వీళ్ళందరూ ఏభయిల్లో, అరవయిల్లో రచనలు సాగించటం మొదలెట్టి కొందరిప్పటికీ రాస్తున్నరు. ద్వివేదుల విశాలాక్షి, ఆర్. వి. లక్షిగార్లని మినహాయిస్తే, కందుకూరి మహలక్ష్మిగారు, అరవింద గారు, తులసి గారువీరందరు ఏభయిల్లో, అరవైల్లో రచనలు మొద లెట్టినా ఊపందికున్నది అరవైల రెండవ భాగంలోనూ, డెబ్బయ్ లలోనే అయినప్పటికీ ఎంతోకొంత సాహిత్యసేవ ఇప్పటికీ చేస్తూనే వున్నారు. వీరే కాకుండా యద్దనపూడిలాంటి రచయిత్రులు అప్పుడప్పుడు అమెరికా వెళ్తూ అక్కడినుంచికూడా కౌముది లాంటి వెబ్ పత్రికలలోవిరివిగా ప్రచురిస్తున్నారు. వీరిని ప్రవాసాంధ్రులని అనలేము, నావుద్దేశ్యంలో.

తర్వాత చెప్పుకోవల్సింది అమెరికాలాంటి విదేశాలలో స్థిరపడి రచయిత్రులుగా పేరు సంపాదించుకుంటున్న తెలుగు వనితామణులగురించి. ఈమధ్య అమెరికా వంగూరి ఫౌండేషన్ అధినేత వంగూరి చిట్టెన్ రాజు గారు నవ్యకి ఇచ్చిన ఇంటర్వ్యూ చదివాను. కొన్ని కొత్త విషయాలు తెలిసాయి. 1964లో ఆంధ్ర జ్యోతి వార పత్రికలో తొలి అమెరికా తెలుగుకథానిక ప్రచురించ బడింది. రచయిత పులిగండ్ల మల్లిఖార్జునరావు. హైదరాబాదు యూనివర్సిటీలో ప్రవాసాంధ్ర రచనలమీద రెండు పిహెచ్ డీలు, రెండు ఎమ్.ఫిల్ ప్రాజెక్ట్ లు ఇప్పటివరకు వచ్చాయట.

అమెరికాలో తానాలాంటి ప్రముఖ సంస్థ లు తెలుగు భాషా సాహిత్యాలకెంతో సేవ చేస్తున్నాయి. ఇదేకాక, విష్ణుభొట్ల - అప్పాజోశ్యుల ఫౌండేషన్, వంగూరి ఫౌండేషన్లాంటి సంస్థలు ఏటేటా అనేకరకాలైన పోటీలు నిర్వహించి ప్రతిభని వెతుకుతూ, వేటా డుతూ, ఉత్సాహవంతులైన వారికి అవకాశాలనిస్తున్నారు. తెలుగుజ్యోతి, కౌముది, ఈమాట తులిక లాంటి వెబ్ జర్నల్స్ అనేకరకాలుగా వెరైటీ పత్రికలని తీసుకొస్తున్నారు. గొల్లపూడి, యద్దనపూడి లాంటి చెయ్యి తిరిగిన రచయిత/త్రులు, ఇంకా సాహిత్యాభిలాష వుండి ఉత్సాహంవున్నవారు రాస్తున్నారు. రచయిత్రులలో దశిక శ్యామలాదేవి, చల్లా సత్యవతి, మాచిరాజు సావిత్రి, ఆదిరాజు ప్రియ, నోరి రాధిక, సూర్యదేవర ప్రమీల, సాయి లక్ష్మి ఇంకా ఎందరో. ఇంకో ఆసక్తికరమైన విషయమేటంటే ఈ రోజుల్లో తరచు చూస్తున్నాము, పెద్దవయస్సు వచ్చాక మనవలని చూసుకోడానికో ఒక్కళ్ళూ ఇండియాలో ఉండలేకో కొందరు పిల్లలదగ్గరికి వెళ్ళి అక్కడ ఊరికే కూర్చోకుండా కథలు రాయటంకొనసాగించే కొందరు చెయ్యి తిరిగిన రచయిత్రులు. ఒక రకంగా అసూయ పడాలి ఎక్కడికెళ్ళినా వారి వారి ప్రతిభని వృధా చెయ్యకుండా రాయగలుగుతున్నారు. రచన కావలసిన ముడి సరుకు వారి మెదడేకదా! అక్కడికి వెళ్ళాక వారికి ఎదురైన సర్దుబాటు సమస్యలు వారు చూసి, అనుభవించిన అమెరికా ఆంధ్రుల సంస్కృతీ సంస్కారాలు, మనవలతో గడిపిన క్షణాలు, వాళ్ళకి లోపించిన ఆంధ్ర సంస్కృతీ సౌరభాలని తాతయ్యలు మామ్మలు అమ్మమ్మలు ఎల్లా పూడ్చటానికి విఫల/సఫల యత్నాలు చేస్తారో లాంటికథలు ఒకరకమైనవయితే, అప్పుడే అమెరికా గడ్డమీద అడుగుపెట్టి వాళ్ళకి కనిపించి/అనుభవించిన సంస్కృతీతేడాలు, కొన్ని అవగాహనలోపంతో చేసేతప్పులు కొందరికి కథావస్తువులు. ఇదికాక చదువులకోసం వెళ్ళిన వాళ్లు సాంస్కృతికంగా కాక రిసెర్చ్ ఫెసిలిటీస్ గురించో అక్కడ నిలదొ క్కుకునే దాకా వాళ్ళూ పడిన ఆర్థిక ఇక్కట్లని గురించో ఆదుకున్న ఏ భారతజాతీయుడికి కృతజతతోనో కథలు చదువుతాము. స్త్రీల సాహిత్యానికి వస్తే కుటుంబసంబంధాలలో వున్న వస్తున్న మార్పులు, తమసంస్కృతిని తమ తర్వాత తరంవారు దూరమై పోతారేమోనన్న తపన, కొన్నాళ్ళక్కడవుండగానే ఆసంస్కృతి ఎంతగొప్పదో దానిముందు మన వాట్లు ఎంత చెడ్డవో రాసే వాళ్ళు కొందరు- ఏదైనా అవసరమొచ్చి రాత్రి తొమ్మిదిన్నర తర్వాత ఫోన్ చెయ్యటం చెడ్డ అలవాటు, అల్లాగే ముందు చెప్పకుండా ఎవరింటికన్నా వెళ్ళటం తప్పు. ఇల్లాంటి వాటిని మనం కూసుబాయి తప్పులంటాం. అమెరికా నుంచి ఇప్పుడు రాసున్న స్త్రీలలో మాచిరాజు సావిత్రి గారి కథ '*అనుబంధం*' అని చదివాను. రాజు అనే అప్పుడే అమెరికా చేరుకున్న యువకుడు క్రికెట్ మాచ్ చూడటంకోసం స్నేహితులదగ్గరికి వెళ్తాడు. వాళ్ళ సంభాషణలలో ఒక స్నేహితుని భార్య అమెరికాలో ఎన్నాళ్ళున్నా

స్నేహితులంటూ వుండరని బాధపడ్తుంది. ఆ సంభాషణ లోనే రాజు చిన్నప్పుడు క్రికెట్ చూడ లేదంటే మిత్రబృందం ఆశ్చర్యపోతారు. బీరు అయిపోయిందని అందరూ బయటకివోతారు వాళ్ళకి షాపు బయట ఒక చిన్న పిల్లవాడు కనపడి తనకికూడా బీరు కొనిపెట్టమని అడుగుతాడు. వాళ్ళు వాడిని హేళన చేసి వెళ్ళిపోతారు రాజు అల్లా వెళ్ళేక ఆ మార్క్ అన్న కుర్రవాడికి చిన్నపిల్లలికి అమ్మరు అని చెపుతారు. నాకు తెలుసు అందుకే మిమ్మల్ని అడిగానని చెపుతూ ఆ బీరు తనతండ్రికని తీసుకెళ్ళకుండా వెళ్తే కొడ్తాడని చెపుతూ ఎవరైనా కంప్లయింట్ ఇస్తే తనని ఫోస్టర్ హోమ్ కి పంపిస్తారని అప్పుడు తనతండ్రిని చూసుకునే వాళ్ళుండరనీ వాపోతాడు. రాజు అతనిని ఓదార్చి అతని తండ్రితో తను మాట్లాడుతానని అభయమిచ్చి వాడితో వెళ్తాడు స్నేహితుల్నొదిలేసి. మామూలుగా మనంచదివే కథలకంటే భిన్నంగావుందనిపించింది. అల్లాగే సూర్యదేవర ప్రమీల రాసిన *'తోడు-నీడ'* కథ. ఇండియా తల్లిదండ్రులు వ్యతిరేకించారని ప్రేమించిన వాడిని వదిలేసి వాళ్ళు చూసిన వాడిని చేసుకుని అతను స్త్రీలోలుడని తెలుసుకుని నానా అవస్థలు పడి అతనినుంచి తప్పించుకుని అమెరికా లో పిల్లల్ని చదివించుకుని పెద్దవాళ్ళని చేసేసమయానికి ఒక అమెరికన్ కోరి పెళ్ళిచేసుకుంటాడు, కూతురుకూడా సహాయసహకారాలివ్వడంతో. అతడు చివరికి అబద్ధాలు చెప్పాడని మంచివాడూ కాడని స్నేహితురాలికి బాధపడ్తూనే ఆమెని నీకు తోడుగా నాభర్త కజిన్ ఉన్నాడు పరిచయంచెయ్యనా అని అడుగుతుంది. స్త్రీలు, రిలేషన్షిప్స్ పెళ్ళిళ్ళు ఏదేశంలోనయినా ఈరోజుల్లో అభద్రతతో నిండివున్నవని చెప్పటానికి రచయిత్రి చెప్పటానికి ప్రయత్నించారని అనిపిస్తుంది. *'అమ్మా!నాకుపెళ్ళిచెయ్యవూ?'* అన్న సాయిలక్ష్మిగారికథకూడా వస్తువు సామాజిక దృక్పథంతో రాసినది వీరందరికంటే ముందు చెప్పుకోవల్సిన రచయిత్రి నిడదనోలు మాలతిగారు తులిక అనే పత్రిక వెబ్ ద్వారా నడిపిస్తూ ప్రశంసనీయమైన సేవ భాషకీ సాహిత్యానికీ చేసున్నారు. కథా రచయిత్రిగాకంటే అనువాద సాహిత్యంమీద మంచి విశ్లేషణాత్మకమైన వ్యాసాలు రాస్తుంటారు. ఇటీవల సాహిత్య అకాడమీ ద్వారా ఒక స్త్రీల రచనల సంకలనాన్ని తీసుకొచ్చారు. ఇండియా వచ్చి అనేక రచయితలతో/త్రులతో సంభాషణలు జరిపారని కొన్ని పత్రికలలో చదివాను. కొన్ని మంచికథలు వున్నాయి కొన్ని మరీ సింప్లిస్టిక్గా వున్నావీ వున్నాయి. కథల అత్తయ్యగారు అనే సంకలనాన్ని 2010 లో ప్రచురించారు. ఇందులో ఇరవైమూడు కథలున్నాయి. *'అయ్యో!ఒక్కరైనా చెప్పలేదు'* అనే ఒకకథలోఅమెరికా వెళ్ళిన ఒక అమ్మాయి మొదటిసారిబయటికి వెళ్ళినప్పుడు జారి పడుతుందట మంచులో జారి పడతారని ఎవరూ ఎప్పుడూ చెప్పలేదుకనక అవిషయం తెలియనంత అమాయికత్వంలో పెరిగిందట. నేను అనేకథలో ఒక అందవికారుడైన ఒక యువకుణ్ణి కేవలం నత్తి వుందనే కారణంగా అందరూ వేళాకోళం చేస్తూ వుంటారు, కనకరాజైతే మరీను. ఒకరోజు తను రాసిన కవితని చూపిస్తూ తన బలహీనత ఎందుకు అందరూ ఎక్కిరిస్తారు అని అడుగుతాను. కథానాయిక అతని ఆత్మగౌరవం అతనికెంత ముఖ్యమో గ్రహించుకుంటుకుంటుంది. చివరికి ఒకరోజు భరింపలేని స్థితి వచ్చేసరికి తిరగబడి చెయ్యి చేసుకుంటాడు కనకరాజుమీద. ఆతగాడి మీద ఎంక్వైరీ వచ్చి నాయికని రిపోర్ట్ రాయమంటాడు వాళ్ళ అధికారి. ఆమెకూడా ఒకరకమైన స్థిరనిశ్చయంతో రాయటానికి కూర్చుంటుంది. *'ఆనందోబ్రహ్మ'* అనేకథలో ఇండియాలో రైల్లో ప్రయాణంచేస్తున్న నేరేటర్ కి కరుణ అనే ఒకస్త్రీ పరిచయమై తనభర్త అమెరికాలో వున్నాడనీ అతని స్వభావం దృష్ట్యా విసుగెత్తి వెనక్కి వచ్చేసినట్టుచెపుతుంది. అతను పెళ్ళాంపిల్లల్ని పట్టించుకోకుండా సమాజసేవలో విలీనమయిపోతాడని ఆమె పికాయితయితే అదే రైల్లో ప్రయాణంచేస్తున్న ఒక లాయర్ ఆమెకి భర్తని కోర్టుకీడ్చమని చెపుతుంది. అమెరికా తిరిగి వెళ్ళిన నేరేటర్ అక్కడ సురేఖ అనే మరో పరిచయస్తురాలి ద్వారా మరో కథ వింటుంది. ఆమెకీ ఆమెకీ వచ్చిన విభేధాల్ని బ్రహ్మ అనేగుడ్ సమారిటన్ సహాయచేస్తూ ఏళ్ళతరబడి సహాయంచేస్తాడట. చివరికతను రావడం మానేశాడని బాధ పడ్తుంటే అల్లాంటి మరో ఆమెని ఉద్ధరించే హడావుడిలో ఈమెని వెనక్కి నెట్టిపేశాడట. ఆబ్రహ్మగారు కరుణ భర్త ఆనంద్ గారు ఒకరేనని మీకీపాటికి అర్థమయ్యే వుంటుంది. సమాజసేవలో పేరు పొందాలనుకునేవాళ్ళకి స్వంత కుటుంబానికి చేసే అన్యాయం అర్థమవ్వదని కథ. ఇవి మచ్చుకి కొన్ని కథలు. ఆంధ్రానుంచి వేరే

రాష్ట్రాలకి వెళ్ళిన వారికి పుట్టిన గడ్డకంటే బిన్నమైన సంస్కృతి కనపడలేదని చెప్పలేముగాని ఎక్కువగా కుటుంబసమస్యలు, సంసారంలో అసమానమైన బంధాలు బాధ్యతలు వీటిని గురించేరాశారు. అమెరికా వెళ్ళిన వారు సంసార అసమానతల గురించి రాస్తూనే పుట్టిపెరిగిన భూమి పట్ల అక్కడి పల్లెల పట్ల అసహజమైన మమకారంతోగాని వాళ్ళు చేరుకున్న సమాజం గొప్పతనాలుగాని గుణగానాలు చేస్తూ రాసారు. మొత్తానికి పుట్టిన గడ్డమీద మమకారం కొందరికైతే, దత్తదైన గడ్డమీద మమకారం కొందరికి వీటిమధ్య సమతుల్యం సమస్యలనేవి ప్రతి సమాజంలో వుంటాయన్న స్పృహ వస్తే స్త్రీల ప్రపంచం మరింత విస్తీర్ణమయి ఇంకా మంచిరచనలు వస్తాయనటంలో సందేహం లేదు.

అమెరికాలో ఆంధ్రులు రాసిన కథల పుస్తకాలు మాత్రం పుంఖానుపుంఖాలుగా వచ్చాయి. ఒక్క వంగూరి ఫౌండేషన్ వారే దాదాపు ముప్పై ఏడు సంకలనాలు ప్రచురించారని చిట్టేన్ రాజుగారొక ఇంటర్వ్యూలో చెప్పారు. ఇక్కడ నిర్మొహమాటంగా కొన్ని విషయాలు చెప్పాలి. ఈ రకమైన సంస్థలు ప్రవాసాంధ్రులకి ఎనలేని సేవని, బలాన్ని చేకూరుస్తాయనటంలో సందేహం లేకపోయినప్పటికీ, ఒక జీవితకాలం వుద్యోగం చేసి కూడపట్టుకుని కుటుంబాన్ని నడపవలసిన బాధ్యతలున్న భారతీయరచయితలకి, రచయిత్రులైతే ఆస్థుపాస్థులుండీగాని భర్తల, కుటుంబీకుల సహ కారముంటే కాని అయిదేళ్ళకొకపుస్తకాన్ని ప్రచురించలేరు. ప్రచురణకర్తలు కోరి పుస్తకాలు రాయించుకుని డబ్బులిచ్చేది పేరు ప్రఖ్యాతులు సంపాదించుకునే వాళ్ళకే కాని యువరచయితలికి కాదు, అల్లాంటిది అమెరికాలో రెండు మూడుపేజీలు రాసి కథావస్తువు, కథాకథనశైలి, పటుత్వమన్నది ఏకోశానాలేకుండా రచయితలు రచయిత్రులు అనిపించుకుంటున్నారంటే డాలర్ల మహిమ అని చెప్పక తప్పదు. అసలు మంచి రచయితలు లేరని కాదు, వాసిమీద కాక రాశి మీద దృష్టి పెడితే ఎల్లాంటి కథలు వస్తాయన్నది ఎంతకాలం నిలుస్తాయన్నది గమనించాల్సిన విషయం.

ఇప్పుడు ఆంగ్ల సాహిత్యంలో 'ఫస్ట్ బుక్ ఫినామినా' అని ఒకటుంది. మొదటిపుస్తకాన్ని ఎంతలా ఆకాశానికెత్తేస్తారంటే మళ్ళీ అల్లాఓటి పుస్తకం మరోటి రాయలేని దౌర్భాగ్యం ఏర్పడుతుంది. అల్లాగ ఏమాత్రం పరిశీలనకి తావివ్వకుండా ప్రచురిస్తే ఆపత్రికలు కూడా డాలర్లవర్షం కురిసినన్నాళ్ళు నడిచి తర్వాత కాలగర్భంలో కలిసిపోయే ప్రమాదముంది. స్వదేశంలో డాలర్లిచ్చి పత్రికలని ప్రచురణకర్తలని పోషించే వారుకూడా కళాపోషకులని ఒక గుర్తింపు స్వదేశంలో రావలని చేస్తుంటారు.

మాతృదేశంలో సాహిత్య పంధాలని చేతుల్లో పెట్టుకుంటే విదేశాంధ్ర సాహిత్యం మనకంటే గొప్పగా వుందని చెప్పటానికి ఆస్కారముంటుందికదా! ఆంగ్లసాహిత్యంలో జరుగుతున్నట్టే ఇక్కడా రెండుగా విభజింపబడే ప్రమాదం అప్పుడే మొదలయింది. వీరికి మనంఇచ్చే గుర్తింపు ప్రతిభమీద ఆధారపడి వుంటే కొంత దీన్ని నివారించగలుగుతాము.

ఇంత నిర్మొహమాటంగా ఈ భావాలని వ్యక్తీకరించినందుకు క్షమిస్తారని ఆశిస్తూ నాకీ అవకాశాన్నిచ్చిన సంచాలకులకి కృతజతలు తెలుపుకుంటూ ముగిస్తున్నాను.



SIDDHENDRA

KUCHIPUDI ART ACADEMY

Artistic Director and Founder:

Guru Swathi Gundapuneedi

Locations:

- Edison, NJ
- Balaji Temple, Bridgewater, NJ
- Sri Guruvayurappan Temple, Morganville, NJ
- Kendell Park, NJ

**Contact Details:**

**Email: Kuchipudi_usa@yahoo.com**

**Phone: (732) 429 2948**

**Telugu Fine Arts Society (TFAS)**
**c/o, Vasant Naidu Tanna**
**287 Pinelli Drive**
**Piscataway, NJ 08854**

PRSRT STD
US Postage PAID
Permit #6
New Brunswick, NJ

**Return Service Requested**

*****************************************************************************************

## IN MEMORY OF SHANTHI SRIKONDA
## DECEMBER 27, 1941 - JUNE 11, 2001

Mangoes, Mangoes everywhere
as the season starts in May every year
I remember how your grandfather
made sure, when you were young,
He used to hide and give one mango
each day at dinner
You were so fond of the fruit
that every time we went for groceries
First thing you looked for mangoes
and were happy and contented
To have one fruit each day.
Little things like these are what
made me fall in love with you.

The sacrifices you made for the family
and especially for me
Are countless. You always made sure that
whatever difficulties
We all went through you made them
look easy to overcome and
You were a constant source of strength
for all of us
And made us feel that with time
everything will be better.



The Roses and flowers are in full bloom.
As you always wanted, I continue to share these flowers with friends
Thank you, for watching me to make sure I do take care of the garden.
I promise I will continue as long as I can and remember you in these pretty colors



**Your childhood sweetheart**
**And always loving husband, Satya**
**Shashi,Vijaya and Shanivi**
**Sanjay & Nalin**
**Susheel, Susan, Raina and Vikram**

**June 11, 2012**

*Shanthi Travel, Inc.*
Ph. 973-423-4444; Shanthitravel_99@yahoo.com